


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
గ్రేటర్ హైదరాబాద్
గురువారం 20 నవంబర్ 2025 పేజీలు 11

### ఇందిరాగాంధీ జయంతికి...

# ఇందిరమ్మ చీరల పంపిణీకి శ్రీకారం

**ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన సీఎం రేవంత్ రెడ్డి**



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి ):మాజీ ప్రధాన మంత్రి, దేశ చరిత్రలో అపూర్వ ముద్ర వేసిన ఇండిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు నెక్లెస్ రోడ్‌లోని ఇందిరా గాంధీ విగ్రహా నికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క , మంత్రివర్గ సభ్యులు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ సలహాదారులు, మేయర్‌తో పాటు గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి గారు, కార్పొరేషన్ చైర్మన్లు మరియు ఉన్నతాధి కారులు పాల్గొన్నారు.అనంతరం నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడు తూ... దేశంలో రాజకీయ అనిశ్చితి నెలకొన్న అత్యంత క్లిష్ట సమయంలో దేశాన్ని ముందుండి నడిపించిన ధీర నాయకురాలు ఇందిరా గాంధీ అని గుర్తు చేశారు. అంబే ద్కర్ ఆశయాలను సాకారం చేయడంలో ఆమె కీలక పాత్ర పోషించారని చెప్పారు.బ్యాంకుల జాతీయీకరణ, అగ్రిక ల్చర్ ల్యాండ్ సీలింగ్ చట్టం తీసుకువచ్చి పేదల కోసం భూముల పంపిణీ చేయడం, పేదలకు గృహాల నిర్మాణం %-% ఇవి అన్నీ ఇందిరమ్మ పాలనలోనే సాధ్యమైందని సీఎం విశ్లేషించారు. పాకిస్థాన్‌తో యుద్ధ సమయంలో దేశాన్ని కాపాడిన ధీశాలి ఇందిరమ్మ అని పేర్కొన్నారు. తర్వాత సీఎం రేవంత్ రెడ్డి గారు పలువురు లబ్ధిదారులకు ఇంది రమ్మ చీరలను అందజేసి పంపిణీ కార్యక్రమానికి శ్రీకా రం చుట్టారు. ప్రభుత్వం కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా చర్య లు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రు లు, ఎమ్మెల్యేలు, మేయర్‌తో పాటు డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి పాల్గొన్నారు.

### పేక మేడల్లా

# అక్రమ నిర్మాణాలు

- పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు
- అనుమతులు ఒకలా నిర్మాణం మరోలా





సికింద్రాబాద్ మేజర్ న్యూస్ :తార్నాక డివిజన్ పరిధిలోని లాల పేట ప్రధాన రహదారికి ఆను కొని లాలపేట మజీద్ ఎదురుగా ఒక నిర్మాణం, సికింద్రాబాద్ సర్కిల్ పరి ధిలోని తార్నాక డివిజ న్ లో గల్లీ గల్లీలో అక్రమ నిర్మా ణాలు కొనసా గుతు న్నాయి. అనుమ తికి మి ంచి అక్రమ అం తస్తులు నిర్మిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మ కునీరెత్తినట్లు వ్యవహరి స్తున్నారు. అడ్డుకో వా ల్సిన అధికా రులు నోట్ల కట్టలకు, పై అది, కారుల ఒత్తిడికి, ప్ర జాప్రతిని ధుల భయా నికి అక్రమ నిర్మాణాలను చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. సర్కిల్ పరిధిలో వందల్లో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం చర్యలు తీసుకోకుండా కేవలం ఆఫీసుకు పరిమితం కావడం మిగతా 2లో

### చెరువుల సుందరీకరణ,అభివృద్ధి పనులపై

# అధికారులతో ఎమ్మెల్యే గాంధీ సమీక్ష



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలో జరుగుతున్న చెరువుల సుందరీకరణ, సంర క్షణ,అభివృద్ధి పనులపై బుధవారం వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే గాంధీ కార్యాలయంలో కార్పొరేటర్ ఉప్ప లపాటి శ్రీకాంత్,,ఇరిగేషన్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ సమీక్ష సమావేశం నిర్వహించారు. మిగతా 2లో

### హైదరాబాద్‌లో స్థాపించిన సీనియర్ సాథి

# రోల్ మోడల్‌గా నిలవాలి

### రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో సీనియర్ "సాథి" కార్యక్రమాన్ని బుధవారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరితోకల్సి లాంఛనంగా ప్రారంభించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో దివ్యాంగులు,వయో వృద్ధుల సంక్షేమ శాఖ, యంగిస్తాన్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సీనియర్ సాథి కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ యువత సమయం లేక మిగతా 2లో

# అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలి

## పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్లో మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ మెయిన్ రోడ్డు, సమత నగర్ కాలనీల లో రూ. 1 కోటి 83 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే బీటీ సీసీ రోడ్ల నిర్మాణం పనులకు కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు గారి తో కలిసి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం శేరిలింగంపల్లి నియోజకవర్గం కాలనీల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నాను అన్నారు. ప్రజల సౌకర్యార్థం బీటీ సీసీ రోడ్ల నిర్మాణము పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. కొంత మంది స్వార్థపరులు జీవోలు లేకుండానే 60 ఫీట్ల రోడ్డుని 100 ఫీట్లు గా చూపించి 30 అంతస్తులపైనే భవనాలు నిర్మించుకుని అమ్ముకుని వెళ్లిపోయారని మండిపడ్డారు. దీనివల్ల జేఎన్టీయూ%-%ప్రగతినగర్ మార్గంలో తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు ఏర్పడి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఈ అక్రమాల విషయాన్ని జిహెచ్ఎంసి కమిషనర్‌కు సవివరంగా తెలిపామని, త్వరలో జరుగబోయే కౌన్సిల్ సమావేశంలో కూడా ప్రస్తావించనున్నామన్నారు. హైదర్‌నగర్ డివిజన్‌లో 90 శాతం అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులు త్వరలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలియజేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 1650 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని తెలిపారు. సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని అధికారులకు సూచించారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతినపనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# బ్యాంకుల జాతీయీకరణ ఒక మైలురాయిగా నిలిచింది

## -పీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్:భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ చేసిన బ్యాంకుల జాతీయీకరణ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిందని పీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ అన్నారు.బుధవారం ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీ భవన్, నెక్లెస్ రోడ్డుల్లో జరిగిన వేడుకలకు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఇందిరా గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు.అనంతరం కోట నీలిమ మాట్లాడుతూ దేశానికి ఏకతాటిపైకి తెచ్చేందుకు ఇందిరా గాంధీ కృషి చేశారన్నారు.వాటిల్లో బ్యాంకుల జాతీయీకరణ,ఆర్థిక సంస్కరణలు ముఖ్యమైనవిగా పేర్కొన్నారు.వాటి ద్వారా రోటీ, కప్డా, మకాన్ నినాదాన్ని బలపరిచారని పేర్కొన్నారు.భూసంస్కరణల వంటి సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్న విషయాన్ని గుర్తు చేశారు.దేశ సమగ్రతను కాపాడేందుకు,పేదరిక నిర్మూలన కోసం పాటుపడిన ఉక్కు మహిళను స్మరించుకోవడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని నీలిమ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులున్నారు.

# బ్లింకిట్ ద్వారా నిమిషాల్లో ఫారెక్స్ కార్డులు ఇంటికే డెలివరీ




మాదాపూర్ మెజార్ న్యూస్ : విదేశీ ప్రయాణికుల కోసం థామస్ కుక్ ఇండియా నుంచి కొత్త సౌకర్యం %-% బ్లింకిట్ ద్వారా నిమిషాల్లో ఫారెక్స్ కార్డులు ఇంటికే డెలివరీ.విదేశీ ప్రయాణాలు చేసే నగరవాసులకు థామస్ కుక్ ఇండియా మరో వినూత్న సేవను అందుబాటులోకి తీసుకొచ్చింది. దేశంలో తొలిసారిగా, బ్లింకిట్ ద్వారా ఖాళీ ఫారెక్స్ కార్డులను నిమిషాల్లోనే కస్టమర్ల ఇంటి వద్దకు చేరవేస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. ఢిల్లీ, ముంబై, బెంగళూరు, పుణె, చెన్నై వంటి నగరాల్లో విజయవంతంగా కొనసాగుతున్న ఈ సేవను ఇప్పుడు హైదరాబాద్‌లో కూడా ప్రారంభించారు.హైటెక్ సిటీ, టీ-హబ్ వంటి ప్రముఖ టెక్ కేంద్రాలతో హైదరాబాద్ దేశంలో కీలక టెక్ హబ్‌గా ఎదుగుతుండగా, విదేశాలకు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థుల సంఖ్య భారీగా ఉండటంతో ఫారెక్స్ అవసరం పెరుగుతోందని థామస్ కుక్ వెల్లడించింది.బ్లింకిట్‌లో బార్డర్‌లెస్ ట్రావెల్ కార్డ్ / స్టడీ బడీ కార్డ్ కోసం ఆర్డర్ చేసే అవకాశం,అవసరమైన పత్రాలు సమర్పించి చెల్లింపు పూర్తి చేసిన వెంటనే డెలివరీ,కార్డు అందిన తరువాత వెంటనే వీడియో ధృవీకరణ %ద% పత్రాల పరిశీలన ఉంటుంది.థామస్ కుక్ ఫారెక్స్ విభాగం ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ దీపేష్ వర్మ మాట్లాడుతూ "క్విక్ కామర్స్ వలన వినియోగదారుల అంచనాలు పూర్తిగా మారాయి. ఈ వేగాన్ని ఫారెక్స్ రంగంలోకి తీసుకురావడంతో, చివరి నిమిషంలో కూడా ప్రయాణికులు సులభంగా సిద్ధం కావచ్చు. వినోద ప్రయాణికులు, విదేశీ విద్యార్థులిద్దరికీ ఈ సేవ మరింత ఉపయోగకరంగా ఉంటుంది" అని పేర్కొన్నారు.అలాగే, ఈ సేవ వాట్సాప్, గూగుల్ పే, టీసీ పే వంటి డిజిటల్ ఫారెక్స్ ప్లాట్‌ఫార్ములతో అనుసంధానమై ఉండటం ద్వారా, 'ఇండియా కా ఫారెక్స్ స్పెషలిస్ట్'గా తమ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తామని కంపెనీ తెలిపింది.

# బిఆర్ఎస్ నేత సుధాకర్ మృతి

## విచారం వ్యక్తం చేసిన మాజీ మంత్రి



అమీర్ పేట,మేజర్ న్యూస్:అమీర్ పేట డివిజనులోని బుద్దనగర్ కు చెందిన బిఆర్ఎస్ నాయకుడు నక్కా సుధాకర్ గౌడ్ ఆకస్మికంగా మృతి చెందారు.ఆయన మృతి పట్ల మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విచారం వ్యక్తం చేశారు.విషయం తెలుసుకున్న ఆయన బుద్దనగర్ లోని సుధాకర్ గౌడ్ నివాసానికి బుధవారం వెళ్లారు.పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళి అర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.సుధాకర్ మృతి చాలా బాధాకరమన్నారు.పార్టీ ఒక విలువైన కార్యకర్తను కోల్పోయిందని తెలిపారు.కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.ఎమ్మెల్యే వెంట అమీర్ పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి,బిఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి,కూతురు నర్సింహ,కట్టా బలరాం,టిల్లు భాయ్,మధు,ప్రకాశ్ గౌడ్,బాబా గౌడ్,శ్రీనివాస్ గౌడ్,వేణు గౌడ్,సత్యనారాయణ తదితరులున్నారు.

చెరువుల సుందరీకరణ,అభివృద్ధి పనులపై

# అధికారులతో ఎమ్మెల్యే గాంధీ సమీక్ష



**మొదటి పేజి తరువాయి :** ఈ సం దర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ చెరువుల సుంద`రీకరణ, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, నిర్ణిత సమయంలో చెరువులను అభివృద్ధి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.చెరువులను స్వచ్ఛందంగా దత్తత తీసుకొని సీఎస్ఆర్ నిధులతో సుందరీకరణ పనులు చేపడుతున్నామని తెలిపారు. పటేల్ చెరువు , గంగారాం పెద్ద చెరువుల సుందరీకరణ భాగంగా న్యాయ చిక్కులు ఉండడంతో కేసు కోర్టు పరిధిలో ఉండటం వల్ల, అభివృద్ధి పనులకు ఆటంకం ఏర్పడింది అని అన్నారు. న్యాయ ప్రక్రియను వేగవంతం చేయడం వంటి చర్యలు తీసుకోవాలి,టీడీఆర్ వంటి అంశాలు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూసి చెరువుల అభివృద్ధి పనులు త్వరితగతిన ప్రారంభించాలని అధికారులకు ఎమ్మెల్యే గాంధీ సూచించారు.చెరువులలో కలుషిత నీరు కలవకుండా చేపడుతున్న డ్రైనేజి వ్యవస్థ మళ్లింపు పనులు వేగం పెంచాలని, పనులు నాణ్యత ప్రమాణాల తో చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు ఈఈ మల్లేష్, డీఈ రాజశేఖర్, ఈఈ గులాం మహమ్మద్, ఏఈ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేక మేడల్లా అక్రమ నిర్మాణాలు

**మొదటి పేజి తరువాయి :** పలు విమర్శలకు తావిస్తోంది. సికింద్రాబాద్ సర్కిల్ లో అక్రమ నిర్మాణదారుల వద్ద నుంచి అధికారులు ఫ్లోర్ కు లక్షల్లో సెటిల్మెంట్లు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తార్నాక డివిజన్ పరిధిలోని లాలపేట ప్రధాన రహదారికి ఆనుకొని లాలపేట మజీద్ ఎదురుగా ఒక నిర్మాణం, మంజరి ఆసుపత్రి పక్కన మరో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఈ రెండు అక్రమ నిర్మాణాలు జీహెచ్ఎంసి నుంచి తీసుకున్న అనుమతులకు విరుద్ధంగా జి ప్లస్ 2 అనుమతి తీసుకొని అదనంగా ఒకటి, రెండు అంతస్థులు నిర్మిస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాల విషయమై టౌన్ ప్లానింగ్ అధికారుల దృష్టికి వెళ్లి నెలరోజులు గడుస్తున్నా ఇప్పటికి చర్యలు తీసుకోకపోవడం వెనక పలు అనుమా నాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అక్రమ నిర్మాణాల నుంచి సర్కిల్ జెడ్ సి, డిసి, ఏసీపీ, సెక్షన్ ఆఫీసర్, చైన్ మెన్ వరకు లక్షల్లో మామూలు వెళ్లాయని అందుకే ఎటువంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సికింద్రాబాద్ సర్కిల్ జెడ్ సి, డిసి, ఏసీపీ స్పందించి అక్రమ నిర్మాణాలపై కొరడా జులిపించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## హైదరాబాద్‌లో స్థాపించిన సీనియర్ సాథి రోల్ మోడల్‌గా నిలవాలి



**మొదటి పేజి తరువాయి :** సీనియర్ సిటిజన్స్‌తో చూడలేక కొంతమంది కుటుంబ కారణాలతో సీనియర్ సిటిజన్స్‌దూరం పెడుతుందన్నారని,వారి విలువలు, అనుభవాలు యువత తప్పక పంచుకోవాలని వృద్దులు సైబర్ నేరాల్లో మోసపోకుండా చూడాలని ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్రాపర్టీస్ వ్యాల్యూస్ పెరగడంతో వృద్దులు నిర్లక్ష్యానికి గురిఅవుతున్నారని వారి పట్ల ఆప్యాయతతో మెలగాన్నారు. సీనియర్ సాథి గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభిం చుకున్నందుకు రాష్ట్ర మంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలియ జేశారు. గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉండేవని,వృద్దులతో ఆ ఇంట్లో వారంతా వారి అనుభవాన్ని పంచుకునేవారని ఆయన గుర్తు చేశారు. సీనియర్ సిటిజన్స్‌కిక ప్రభుత్వం అండగా ఉంటుందని,వారికి ఏ ఇబ్బందులు లేకుండా చూస్తుందన్నారు. సీనియర్ సాథి కార్యక్రమాన్ని తీసుకువచ్చిన యంగిస్తాన్ స్వచ్ఛంధ సంస్థ నిర్వాహకులు అరుణ్‌కి మంత్రి అభినందించారు. అనంతరం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ప్రసంగిస్తూ వృద్దులపట్ల ప్రభుత్వం స్నేహపూర్వకంగా ఉందని,వృద్దులకు సంబంధించిన కేసులపై న్యాయం జరిగేలా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వటం జరుగుతుందని, వృద్దులకు అండగా నిలవాలన్నారు. ఈ రోజుల్లో కల్చర్,కమ్యూనిటీ వాల్యూస్ తగ్గిపోతు న్నాయని,వృద్దుల అనుభవాలు,విలువలు తప్పక పంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు రాజేందర్,యంగిస్తాన్ నిర్వాహకులు అరుణ్, పార్థ సారధి,సీనియర్ సిటిజన్ సభ్యులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ దళాల పతాక దినోత్సవ నిధి నుంచి కంప్యూటర్ గ్రాంట్

### మంజూరుకోసం మాజీ సైనికుల పిల్లలనుంచి దరఖాస్తుల ఆహ్వానం

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః సాయుధ దళాల పతాక దినోత్సవ నిధినుంచి కంప్యూటర్ గ్రాంట్‌ను మంజూరు చేయుటలకు డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరిన మాజీ సైనికుల పిల్లలనుంచి దరఖాస్తులను ఆహ్వానిస్టున్నట్లు హైదరాబాద్ జిల్లా ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి శ్రీనేష్‌కుమార్ నోరి ఓ ప్రకటనలో తెలిపారు. అకాడమిక్ సంవత్సరం 2025-26లో సాధారణ డిగ్రీ కాని,ఫ్రొఫెషనల్ డిగ్రీ ఏదైనా డిగ్రీ కోర్సులో మాజీ సైనికుల పిల్లలు అడ్మిషన్ తీసుకున్నచోవారు కంప్యూటర్ గ్రాంట్‌కు తగిన అర్హులన్నారు. మాజీ సైనికులు ఆన్‌లైన్‌లో క్రింద వెబ్‌సైట్స్‌ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. తెలగాణ రాష్ట్రంలో ఏదైనా సైనిక సంక్షేమ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకుని గుర్తింపు కార్డు పొందిన మాజీ సైనికులు అందరు అర్హులేనని,మీకు 40వేల రూపాయలవరకు తిరిగి పొందాలన్నారు. కంప్యూటర్ గ్రాంట్‌కి దరఖాస్తు చేసు కొనుటలకు చివరి తేది 31,డిసెంబర్,2025, ఇతర వివరాలకు సోమాజీగూడలోని ప్రాంతీయ సైనిక సంక్షేమ కార్యాలయంను సంప్రదించాలన్నారు.

ప్రధాన మంత్రి స్కాలర్‌షిప్ స్కీమ్ః 2025-26 అకాడమిక్ సంవత్సరంలో ఫ్రొఫెషనల్ (వృత్తి విద్యా కోర్సు)లో జాయిన్ అయిన మాజీ సైనికులకు ప్రైమ్ మినిస్టర్ స్కాలర్‌షిప్‌కోసం కేంద్రీయ సైనికక బోర్డు,న్యూఢిలీలవారు దరఖాస్తు చేసుకొనుటకు ఆహ్వానిస్తున్నట్లు ఆయన చెప్పారు.

వృత్తి విద్యా కోర్సులో జాయిన మాజీ సైనికుల పిల్లలు అందరు ప్రైమ్ మినిస్టర్ స్కాలర్‌షిప్‌కోసం దరఖాస్తు చేసుకోవచ్చని, మాజీ సైనిక అమ్మాయిలకు సంవత్సరానికి రూ.36,000లు,మాజీ సైనిక అబ్బాయిలకు సంవత్సరానికి రూ.30,000ల స్కాలర్‌షిప్‌ను వస్తోందని,ఆన్‌లైన్‌లో కింద తెలిపిన వెబ్‌సైట్‌ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని మాజీ సైనికుల పిల్లలందరు ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# యాచారం శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా ఇన్వెస్టిచర్ సెర్మనీ




యాచారం, మేజర్న్యూన్: యాచారం శ్రీ చైతన్య పాఠశాలలో విద్యా సంవత్సరానికిగాను కొత్త విద్యార్థి నాయకులను ఎన్నుకునే 'ఇన్వెస్టిచర్ సెర్మనీ' అధికార స్వీకార కార్యక్రమం 19.11.2025 బుధవారం నాడు చాలా ఘనంగా, విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా యాచారం సబ్ ఇన్స్పెక్టర్, ఏ.జి.ఎం పల్లె వెంకట్, కోర్డినేటర్ అలీ హాజరయ్యారు. పాఠశాల ప్రిన్సిపాల్,డీన్, ఉపాధ్యాయులు, పి.ఈ.టి మాస్టర్, ఏవో, బోధనేతర సిబ్బంది విద్యార్థులు, తల్లిదండ్రుల సమక్షంలో కొత్తగా ఎన్నికైన విద్యార్థి మండలి సభ్యులు తమ బాధ్యతలను స్వీకరించారు.

పాఠశాల హెడ్ బాయ్‌గా పవన్ కుమార్ యాదవ్.ఎన్, డిప్యూటీ హెడ్ బాయ్‌గా శ్రీకర్.ఎస్, హెడ్ గర్ల్‌గా మీనాక్షి .వీ, డిప్యూటీ హెడ్ గర్ల్‌గా హారిక . కే , సి.సి.ఏ కెప్టెన్‌గా నాగవిద్య. ఆర్, స్పోర్ట్స్ కెప్టెన్‌గా హరిణి. ఎన్ సాకేత్ రెడ్డి .ఎన్, హౌస్ కెప్టెన్‌లుగా ప్రణవ్.ఏ, అన్విత. ఎం, తిరుమలేష్. కే, కౌశిక్. ఎం,వైస్ కెప్టెన్‌లుగా బృంద.కే, పవన్.జె, హర్షిత. కే, అరవింద్.జి, డిసిప్లేన్ లీడర్‌గా పవిత్ర.ఎన్‌లు, తమ పదవులకు సంబంధించిన బ్యాడ్జ్‌లను ముఖ్య అతిధులు, ప్రిన్సిపాల్ నుండి స్వీకరించారు. విద్యార్థి నాయకులు పాఠశాల నియమాలను, విలువలను గౌరవిస్తామని, తమ విధులు చిత్తశుద్ధితో నిర్వర్తిస్తామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా విచ్చేసిన యాచారం సబ్ సబ్ ఇన్స్పెక్టర్ త్యనారాయణ, ఏ.జి.ఎం పల్లె వెంకట్, కోర్డినేటర్ అలీ గార్లు మాట్లాడుతూ, విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు, బాధ్యతలను అలవర్చుకోవడం భవిష్యత్తుకు ఎంతో కీలకమని ఉద్బోధించారు. క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేయాలని, తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ డా. నాగరాజు మాట్లాడుతూ, కొత్త నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నాయకత్వ పదవులు విద్యార్థులలో నమ్మకాన్ని, బాధ్యతాయుతమైన ప్రవర్తనను పెంపొందిస్తాయని పేర్కొన్నారు, ఇలాంటి కార్యక్రమాలు విద్యలో భాగంగా పెట్టి విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందిచటంలో శ్రీ చైతన్య పాఠశాలలు ప్రత్యేక చొరవ చూపుతాయన్నారు, ఈ వేడుకలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమం ద్వారా విద్యార్థులలో నాయకత్వ స్ఫూర్తిని, క్రమశిక్షణను పెంపొందించడం శ్రీ చైతన్య పాఠశాలల ముఖ్య లక్ష్యమని ఛైర్మెన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టరెస్ శ్రీ విద్య తెలియజేసి విద్యార్థుల నుప్రత్యేకంగా అభినందించారు.

# బస్తి బాట ... ప్రజల సమస్యలపై ప్రత్యక్ష దృష్టి

### తార్నాకలో పాదయాత్ర చేస్తూ రహదారి సమస్యలను పరిష్కరించే దిశగా డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): నగరంలోని తార్నాకా పరిసరాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యలను ప్రత్యక్షంగా గుర్తించి పరిష్కరించేందుకు బస్తీ బాట పాదయాత్రను గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి బుధవారం చేపట్టారు. ఆమెతో కలిసి టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి కూడా పాదయాత్రలో పాల్గొన్నారు. డిప్యూటీ మేయర్ మార్గదర్శకత్వంలో జిహెచ్ఎంసి అధికారుల వల్ల రహదారుల స్థితి, డ్రైనేజీ లైన్లు, గుంతలు, నీరు నిలిచే ప్రాంతాలు, ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించే స్థానాలను పరిశీలించారు. కాలనీవాసులతో మాట్లాడి వారి సమస్యలు, సూచనలు, తక్షణ చర్యలు అవసరమైన పాయింట్లను నమోదు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ :"ప్రజలు ప్రతిరోజూ ఎదుర్కొంటున్న రహదారి సమస్యలు ఇకపై వాయిదా పడకుండా తక్షణమే పరిష్కారం చూపిస్తాం. జిహెచ్ఎంసి అధికారులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించాం. ప్రజలు సంతృప్తి చెందే వరకు పర్యవేక్షణ కొనసాగు తుంది,"అని స్పష్టం చేశారు. అదనంగా, డ్రైనేజీలో సిల్ట్ తొలగింపు, స్ట్రీట్ లైట్ల లోపాలు, మురుగు నీటి సమస్యలు, ఫుట్‌పాత్ దెబ్బతినడం వంటి అంశాలను కూడా అధికారులు నమోదు చే శారు. సమస్యల పరిష్కారానికి ప్రత్యేక మాని టరింగ్ టీమ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు డిప్యూటీ మేయర్ సూచించారు. పాదయాత్రలో పెద్ద సంఖ్య లో స్థానికులు పాల్గొని, తమ ప్రాంత సమస్యలను వివరించారు. ప్రజలు ఇచ్చిన సూచనలను భవిష్యత్‌లో అభివృద్ధి ప్రణాళికలో భాగం చేస్తామని డిప్యూటీ మేయర్ హామీ ఇచ్చారు.

# ఉల్లాసంగా పాటలు



కొప్పరపు వెంకటరావు సంస్థ అధ్యక్షులు శ్రీ నటరాజ గాన కళా వేదిక ఆధ్వర్యంలో సినిమా పాటల విభావరి ఉల్లాస పూరితంగా జరిగింది. ప్రసాదరావు ఎస్ ఎస్ చంద్ర శేఖర్ మధు శేష సాయి సాయి కృష్ణ నరేష్ అతిధులుగా పాల్గొన్నారు. బీబీ కే మారుతి రావు అనురాధ శారదా సోని పాటలు పాడారు. అనురాధ నుసత్కరించారు. మధు బర్త్ డే నిర్వహించారు.:

**ముషీరాబాద్ా మేజర్ న్యూస్**

# టి.జి.టి.ఏ. హైదరాబాద్ జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు

### జిల్లా అధ్యక్షులుగా ఎం. ప్రేమ్‌కుమార్ ఎన్నిక.....



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః తెలంగాణ తహశిల్దార్స్ అసోసియేషన్ (టిజీటీఏ) హైదరాబాద్ జిల్లాకు జరిగిన ఎన్నికల్లో జిల్లా నూతన అధ్యక్షులుగా ఎం. ప్రేమ్‌కుమార్ ఎన్నికైన నేపథ్యంలో బుధవారం సాయంత్రం ప్రత్యేకంగా డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, తెలంగాణ తహశిల్దార్స్ అసోసియేషన్ (టిజీటీఏ) సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రాములు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ పాకలు ప్రత్యేకంగా శాలువాకప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించి,శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా నూతన అధ్యక్షులుగా ఏన్నికైన ఎం. ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ తనమీద ఎంతో నమ్మకం ఉంచి,తనను అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా ఏన్నుకున్నందుకు తోటి తహసిల్దార్లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. తెలంగాణ తహసిల్దార్స్ అసోసియేషన్ ఆదేశాలమేరకు తు.చ.తప్పకుండా తనవంతు అసోసియేషన్‌కు విధిగా సేవలు అందిస్తానని,తనను అసోసియేషన్ జిల్లాకు అధ్యక్షులుగా ఏన్నుకోవడంలో ఎంతో సహకారం అందించిన అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ పాకలకు,రాష్ట్ర కార్యవర్గానికి పేరు,పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ప్రేమ్‌కుమార్ తెలిపారు.

**IN THE COURT OF THE HONBLE XXI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT: HYDERABAD**

O.S.NO: 4760 OF 2025

Between:

1.John Maria Anitha. W/o Late John Arokyanathan, Age:63 yrs, Occ: Household,R/o 10-1-840,AC Guards, Rock Memorial School, Khairatabad, Hyderabad-500004. 2. John Naveen Nadhan,S/o. Late John Arokyanathan, Age: 40 yrs, Occ: Pvt Emply, R/o 10-1-672,Flat No.301,3rd Floor, Ceasers Building, AC Guards, Khairatabad, Hyderabad-500004. 3. Mary Grace. D/o. Late John Arokyanathan, Age: 43 yrs, Occ: Household, R/o 6-1-831/1,Jagirdhar Badha, Khairatabad, Hyderabad -500004.

4. John Glory Veronica. D/o. Late John Arokyanathan, Age: 38 yrs, Occ: Pvt Emply,R/o 10-1-672, ,3rd Floor, Ceasers Building, AC Guards, Khairatabad, Hyderabad-500004 ...Plaintiffs.

AND

1. The Tahsildhar [MRO], Khairatabad Mandal, Hyderabad.
2. All others Concerned. ...Defendants

To:-

All others Concerned

This is to bring to your notice that the above-named Plaintiffs have filed SUIT FOR DECLARATION TO DECLARE THE PLAINTIFFS AS THE LEGALHEIRS OF THE DECEASED LATE JOHN AROKYA NATHAN,vide O.S. No. 4760 of 2025, on the file of The XXI Junior Civil Judge, City Civil Courts At: Hyderabad, and the matter is posted on 17-12-2025 at 10:30 AM. It is hereby informed those having any claims/ objection, may bring them before the court on above mentioned date failing which the matter will be heard exparte.

Sd/- **THOMAS LLOYD, GAURAV KWATRA, SHAIK ATHAR PARVEZ, T. SESHAGIRI&SYED MUDASSAR NAZAR**
Advocates
# 5-9-314/1, First Floor, St. Joseph, Cathedral, Gunfoundry, Hyderabad-1,
Cell: 9849179263

**IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD.**

O.S. No. 4778 of 2025

Between:-

1. Mrs. Jasvinder Kaur,
2. Mr. Rohit Singh Bajaj,
3. Mr. Gaurav Singh Bajaj

All are R/o. H.No. 8-2-120/76/RG/ 10, Road No. 2, Banjara Hills, Hyderabad .... Plaintiffs

And

1. Mandal Revenue, Shaikpet Mandal,Hyderabad.
2. All Concerned ....Defendants

To,

All Concern

Please take notice that the plaintiffs have filed suit for declaration to declare the legal status ofLate Guvinder Singh in O.S.No.4778 of 2025 and the same is posted to 08-12-2025at 10.30 A.M. for appearance and objections. Incase anybody having any claims in the above suit, they may approach the above mentioned Hon'ble Court with their claim. Otherwise the matter will be decided in ex-parte.

(BY ORDER OF THE COURT)

**GAURAV KWATRA**
**Thomas Joseph Lloyd**
Advocates & Associates
COUNSEL FOR PLAINTIFFS
Office at M1 & M2, H.No. 3-6-728, Himayathnagar, Hyderabad
Ph. 9885058221.

# మర్యాదపూర్వకంగా సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన జలమండలి ఎండి

**అవార్డును అందుకున్న జరమండలి ఎండి అశోక్ రెడ్డిని సీఎం అభినందించారు.**

**జలమండలి జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చినందుకు సీఎం హర్షం**



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): జల సంరక్షణలో జల్ సంచయ్ జన భాగిదారి జాతీయ అవార్డును అందుకున్న సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. జలమండలి దేశంలోని అన్ని మున్సిపాలిటీలతో పోటీపడి అవార్డును సొంతం చేసుకోవడంతో అశోక్ రెడ్డిని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు.ఈ అవార్డును మంగళవారం 18న జలమండలి ఎండీ అశోక్ రెడ్డి న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో జరిగిన 6వ నేషనల్ వాటర్ అవార్డ్స్ కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము గారి చేతుల మీదుగా అందుకున్నారు. జలమండలికి జాతీయస్థాయిలో గుర్తింపు లభించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జల సంరక్షణలో జలమండలి చేపడుతున్న కృషికి గాను అవార్డుకు అందుకోవడం గర్వంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖ, జల వనరుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన '10 టాప్ మున్సిపల్ కార్పొరేషన్' కేటగిరీలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచినందుకు జల్ సంచయ్ జన భాగిదారి 1.0 అవార్డ్ అందించారు. ఈ అవార్డు భాగంగా నీటి సంరక్షణ కార్యక్రమాల కోసం రూ.2 కోట్ల నగదు ప్రోత్సాహక బహుమతిని జలమండలికి అందిస్తారు. బుధవారం తెలంగాణ సచివాలయం సీఎం ఛాంబర్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, హైదరాబాద్ ఇంచార్జి మినిస్టర్ పొన్నం ప్రభాకర్ మంత్రులు శ్రీమతి సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి పాల్గొన్న ఈ కార్యక్రమంలో జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్, డైరెక్టర్(ఆపరేషన్స్ -1), వినోద్ భార్గవ, కేంద్ర నోడల్ అధికారి జల్ శక్తి అభియాన్ కిరణ్ రెడ్డి, సెంట్రల్ గ్రౌండ్‌వాటర్ బోర్డు సైంటిస్ట్ డా.సుధీర్ కుమార్, జలమండలి ఇంకుడుగుంతల ప్రత్యేక అధికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో సత్తా చాటిన నగర క్రీడాకారులు

రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 19 : యోనెక్స్, సన్ రైస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అండర్ 11 బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ -2025 టోర్నమెంట్ లో నగరానికి చెందిన మ్యాచ్‌పాయింట్ అకాడమీ క్రీడాకారులు సత్తా చాటారు. క్రీడాకారులు లట్టాల శాన్వి, ఎవిలిన్ ప్రియాంక్ ల జోడి డబుల్స్ విభాగంలో అద్భుతమైన ఆటతో ద్వితీయ స్థానం గెలుచుకున్నారు. అద్భుతమైన ఆట తీరుతో ఫైనల్ కి చేరుకున్న ఈ జోడి నువ్వా నేనా అంటూ సాగిన చివరి మ్యాచ్ లో స్వల్ప తేడాతో ఓడిపోయి సిల్వర్ మెడల్ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ చైర్మన్, హెడ్ కోచ్ వేణు ముప్పాల మాట్లాడుతూ.. అద్భుతమైన ఆటను ప్రదర్శించారని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కోచ్ రాధా కృష్ణ, మ్యాచ్ పాయింట్ కోచింగ్ సిబ్బంది వినోద్ ,సిద్ధూ,శివ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా హౌసింగ్ బోర్డు కాలనీలో వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకల్లో చిత్రలేఖనం పోటీలు

**ముఖ్య అతిథిగా స్వచ్ఛభారత్ ఫౌండర్ చైర్మన్ మాధవరం కాంతారావు**




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలోని స్వచ్ఛభారత్ అభియాన్ కన్వీనర్ నర్వ పవన్ ఆధ్వర్యంలో మంగళవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని కెపిహెచ్బి కాలనీ మూడవ ఫేస్ లో గల ప్రాథమిక పాఠశాల భవన విజయం నందు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్వచ్ఛభారత్ ఫౌండర్ చైర్మన్ మాధవరం కాంతారావు విచ్చేసి తెలంగాణ విమోచనలో 560 సంస్థానాల విలీనం సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్రపై గురించి వివరించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, వినోద్ గౌడ్, తోట రమేష్, అంజిరెడ్డి, స్వర్ణమ్మ, జగన్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు విటల్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# సీతాఫల్‌మండి నూతన భవన సెట్విన్ పనులను తనిఖీ చేసిన ఎమ్మెల్యే పద్మారావు

సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండిలో నిర్మిస్తున్న సెట్విన్ నూతన భవన సముదాయం నిర్మాణం పనులను సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్ద సంఖ్యలో నగరానికి చెందిన యువతీయువకులు ఉపాధి తప్పనిసరిగా పొందగల శిక్షణకు ఉపకరించేలా కొత్త సెట్విన్ కేంద్రాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. వారి అవసరాలకు అనుగుణంగా భవనాలను, సదుపాయాలను కల్పించాలని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. రానున్న మూడు నెలల వ్యవధిలోనే కొత్త కేంద్ర కార్యకలాపాలు సిద్ధమవుతాయని అధికారులు తెలిపారు.



# డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

**జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్‌కు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి వినతి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని కాలనీల అభివృద్ధి, సమస్య పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కోరారు. ఈ మేర కు జిహెచ్ఎంసి కమీషనర్ కర్ణన్‌ను కలిసిన కార్పోరేటర్ వినతి పత్రం అందజేశారు. డివిజన్ పరిధిలోని కాలనీలలో రోడ్ల నిర్మాణం, వీధి దీపాలు, పార్క్ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి కావాల్సిన నిధలు మంజూరు చేయాలని కమీషనర్‌ను కోరారు. సానుకూలంగా స్పందించిన కమీషనర్ డివిజన్ అభివృద్ధికి అతి త్వరలోనే ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని కార్పోరేటర్ తెలిపారు.

# ప్రగతీనగర్ కాలనీలో రోడ్డు వేయిస్తా

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని ప్రగతీనగర్ కాలనీలో తప్పకుండా రోడ్డు వేయిస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హామీనిచ్చారు. బుధవారం ఆ కాలనీవాసులు ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం సమర్పించారు. తమ కాలనీలో రోడ్డు పాడైపోయిందని, కొత్తగా రోడ్డు వేయాలని కోరారు. దీనికి వెంటనే స్పం దించిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడు తూ మీ కాలనీలో నెలకొన్న రోడ్ల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జేఏసీ వెంకన్న, మహ్మద్ ఉస్మా న్, వంశీ ముదిరాజ్, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, మారుతీప్రసాద్, కాలనీవాసులు పాల్గొన్నారు

# మనసురాబాద్‌లో సేవాపక్షం స్వచ్ఛభారత్



హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా మనసురాబాద్ డివిజన్ లోని గవర్నమెంట్ హాస్పిటల్ లో డివిజన్ ఓబీసీ మోర్చా, డివిజన్ అధ్యక్షుడు మునగాల హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో సేవపక్షం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి భరత్ ప్రసాద్, ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంజయ్, జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి విజన్ కు పూర్తిగా స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొనడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా డివిజన్ అధ్యక్షులు మంగారెడ్డి, ఓ బి సి మోర్చా డివిజన్ అధ్యక్షులు పందుల ప్రవీణ్ కుమార్ గౌడ్, లింగాచారి, అమరేష్ ముదిరాజ్, ఏంజాల జగన్, శ్రీధర్ గౌడ్, నాంపల్లి రామేశ్వర నూకల పద్మా రెడ్డి, పద్మా రెడ్డి, ప్రమోద్ రెడ్డి, సాయిరాం గౌడ్, జయ తేజ చౌదరి, వెంకటరమణ గౌడ్, కవితా రెడ్డి, అనిత రెడ్డి, విజయ్ కుమార్, రాము తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో ఘనంగా ఇందిరమ్మ జయంతి

**ఉక్కుమహిళ ఇందిరా గాంధీ : వెంకటేష్ యాదవ్**





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గరీబీ హఠావో...! అనే నినాదంతో దేశంలో పేదరిక నిర్మూలనకు, భారత దేశం సమగ్రాభివృద్ధికి విశేషంగా కృషి చేసిన ఉక్కు మహిళ, భారత రత్న, దివంగత మాజీ ప్రధాని ఇందిరమ్మ అని కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి బీ బ్లాక్ అధ్యక్షుడు తుమట్ల వెంకటేష్ యాదవ్ అన్నారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాలు మేరకు బుధవారం ఆయన,కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మల్కాజిగిరి చౌరస్తాలో మాజీ ప్రధాని ఇంది రాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి 108 వ జయంతిని ఘనంగా నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ప్రధాన మంత్రిగా తన హయంలో బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాల రద్దు వంటి అనేక విప్లవాత్మక నిర్ణయాలతో దేశ ప్రగతికి, పేదల అభ్యున్నతికి ఇందిరమ్మ ఎంతో కృషి చేశారని కొనియాడారు. 20 సూత్రాల పథ కాలతో దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టిన ధీశాలి ఇందిరమ్మ అని, ఆమె శక్తి ధైర్య సాహ సాలతో ప్రతి పక్షాల చేత కూడా దుర్గామాత గా కీర్తింపబడిందన్నారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వీర వనిత, ఇందిరాగాంధీ అని, ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు చంద్రశేఖర్, బికే శ్రీనివాస్, గుండా నిరం జన్, పిట్టల శ్రీనివాస్, జీఎన్ వీ సతీష్ కుమా ర్, మల్కాజిగిరి, మౌలాలి, గౌతంనగర్, ఆనంద్ బాగ్, వినాయక్ నగర్ ,నేరేడ్ మెట్ డివిజన్ ల అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్, పోతుల వినోద్ యాదవ్, నోరి సత్యమూర్తి, వైనాల ప్రవీణ్, యూసఫ్, సీనియర్ నాయ కులు సానాది శంకర్, సిరిగిరి రాజు, పీవీ సత్యనారాయణ, రోజారమణి, షేక్ జాన్ బీ, ఆశ, భాగ్యారాణి తదితరులు పాల్గొన్నారు

# వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

▶▶ ఫార్మసీ, రక్త నమూనా సేకరణల కోసం జరుగుతున్న పనుల పరిశీలన ▶▶ మందుల కొరత పై సిబ్బందిపై ఎమ్మెల్యే ఆగ్రహం - అన్ని రకాల మందులు ▶▶ అందుబాటులో ఉంచాలని ఆదేశం



వనస్థలిపురం, మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి బుధవారం వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలను తెలుసుకుంటు, ఇటీవల నూతనంగా వచ్చిన సిటి స్కాన్ యంత్రం ను పరిశీలించారు. సి.టి స్కాన్ కోసం నూతన ట్రాన్స్‌ఫార్మర్ అవసరం ఉన్న నేపద్యంలో స్థానిక ఎలక్ట్రిక్ డి.ఈ కి ఫోన్ చేసి నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఆసుపత్రి ఆవరణలో పేషెంట్స్ సౌకర్యార్థం లిఫ్ట్ కూడా మంజూరు అయిందని అతి త్వరలోనే పనులు ప్రారంభం కావడం జరుగుతుందని ఈసందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఆసుపత్రి ఆవరణలో ప్రజల సౌకర్యార్థం ఫార్మసీ, రక్త నమూనా సేకరణ కోసం స్థలం కెటాయించిన నేపద్యంలో అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. లోపల రద్దీ నివారణలో భాగంగా అతి త్వరలో లోపల నుంచి బయటకు ఫార్మసీ తరలించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఆసుపత్రి బయట ఉన్న స్థలంలో పార్కింగ్ కోసం అప్పటి ఎన్.జి.ఓస్ సొసైటీ వారిని అనుమతి అడగడం జరిగిందని, వారు ప్రజా అవసరాల కోసం ఇవ్వడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో మందుల కొరత ఉందని రోగులు ఎమ్మెల్యేకు తెలపడంతో సిబ్బంది పై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు దామోదర్, జయమాల, రాజన్, అనిల్‌కుమార్, వినయ్‌కుమార్, వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు చింతల రవికుమార్, బిఎన్‌రెడ్డినగర్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అర విందరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గోని శ్రీ ధర్‌గౌడ్, మాధవరం నర్సింహ్మారావు, ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్, పోగుల రాంబాబు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్ర ముగ్ధుల్ని చేసిన ఎమ్మెస్ నాటకం





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃహై హోమ్ అవతార్ ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంలో మధురం సాంస్కృతిక సేవా సంస్థ నిర్వహణలో ఈనెల 15 శనివారం రోజు సురభి కళాకారుల చేత ప్రదర్శింపబడిన ఎమ్మెస్ సుబ్బలక్ష్మి నాటకం ప్రేక్షకుల్ని మంత్రముగ్ధుల్ని చేసింది. బి.ఎస్. జగదీష్ రచించి దర్శకత్వం వహించడమే కాకుండా మధురం సాంస్కృతిక సేవా సంస్థ కార్యదర్శిగా అన్ని బాధ్యతలను సక్రమంగా నిర్వహించి నాటకం విజయవంతం చేయడంలో నూటికి నూరుపాళ్లు కృతకృత్యుడయ్యాడు. ఈ సందర్భంగా ప్రముఖ గాయని వేదవతి ప్రభాకర్‌రావు, అన్నమయ్య పద కోకిల పద్మశ్రీ శోభ రాజుకు, రచయిత్రి గార్లపాటి పల్లవికి, యువ సంగీత దర్శకుడు గౌరి హరి లకు సంస్థ వారు పురస్కారాలు అందజేశారు. నాటకాల్లో సురభి కార్తీక్, హారిక, మేమాన్వి సంతోషి, జాహ్నవి, సుధాకర్, రమాలక్ష్మి, వెంగమాంబ, సుకన్య, కొండలరావు, రాజు, కోటేశ్వర్‌రావు తదితరులు అద్భుతంగా నటించి నాటకానికి ప్రాణం పోశారు. సురభి సంతోష్ కుమార్ మొదలగు వారు అవసరమైన సాంకేతిక సహకారం అందించారు. నాటకం మధ్యలో వచ్చిన ఎమ్మెస్ సుబ్బలక్ష్మి పాడిన భక్తి గీతాలు వినసొంపుగా ఉన్నాయి. కొందరు కాలనీ వాసులు పేద సురభి కళాకారులకు విరాళాలు అందజేశారు. కార్యక్రమాన్ని కాలనీ వాసి జవమలాపురం రాధాక్రిష్ణ సమన్వయం చేశారు.

# రియల్ ఎస్టేట్ అసోసియేట్స్‌కి హెల్త్ కార్డులు ఇవ్వాలి

- వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు - సమగ్ర సమాచారంతో రండి పరిశీలిస్తాం మంత్రి హామీ

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో ఉన్న లక్షలాదిమంది రియల్ ఎస్టేట్ అసోసియేట్స్ కి హెల్త్ కార్డులు ఇవ్వాలని, ప్రమాద బీమా కల్పించాలని తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజా నరసింహ కు వినతిపత్రం సమర్పించారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నారగోని ప్రవీణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి పగడాల రంగారావు వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం నరసయ్యల నేతృత్వంలో వివిధ జిల్లాల ప్రతినిధులు మంత్రిని కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రియల్ ఎస్టేట్ అసోసియేట్స్ కు హెల్త్ కార్డులు ఇవ్వాలని, ప్రమాద బీమా పథకాన్ని అమలు చేయాలని, రియల్ ఎస్టేట్ కు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, తెలంగాణ జిల్లాలలో, పట్టణ ప్రాంతాలలో, హైదరాబాదు నగర చుట్టుపక్కల రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని రక్షించడానికి చర్యలు చేపట్టాలని మంత్రిని కోరారు. దీనికి స్పందించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు మాట్లాడుతూ సమగ్రమైన సమాచారం నివేదికతో మళ్లీ రాగలరని సూచించారు. అసంఘటితంగా ఉన్న రియల్ ఎస్టేట్ అసోసియేట్స్ కు ఏ విధంగా ప్రభుత్వం చేయూతనివ్వడానికి అవకాశం ఉందో ఆలోచిస్తామని ఆయన అన్నారు. గిగా వర్కర్స్ తరహాలో రియల్ ఎస్టేట్ అసోసియేట్స్ కూడా ప్రభుత్వం అండగా ఉండేందుకు అవకాశాలను



పరిశీలిస్తామని ఆయన పేర్కొన్నారు. అందుకు తగిన రియల్ ఎస్టేట్ వ్యాపారుల డేటాతో వచ్చి వివరాలు సమర్పించాలని అసోసియేషన్ ప్రతినిధులకు తెలియజేశారు, మంత్రిని కలిసిన వారిలో అసోసియేషన్ ప్రతినిధులు లక్ష్మణరావు, బొమ్మ వెంకటేశ్వర్లు, పెగడ రమేష్ పెద్దపల్లి , వనజ, జైపాల్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, మక్బూల్ అహ్మద్, మహమ్మద్ అబ్దుల్ అలీమ్, వినోద్ కుమార్ ,కోటరాజు, బసన్న బోయిన రాజేష్ ,దాయేటి శశి తదితరులు ఉన్నారు.

# దివంగత ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ జి. నిరంజన్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 108వ జయంతిని పురస్క రించుకుని బుధవారం నెక్లెస్ రోడ్డులోనిగల ఇందిరాగాంధీ విగ్రహానికి రాష్ట్ర బి.సి. కమీషన్ చైర్మన్ జి. నిరంజన్ ప్రత్యేకంగా పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ దేశ సేవా భావం,జాతి ఐక్యతకోసం అవిరళంగా కృషిచేసిందన్నారు. సామాజీక న్యాయం,మహిళ సాధికారత,జాతీయ అభివృద్ధిపట్ల ఆమె చూపిన కృషిని ఇద్దరు చైర్మన్లు ప్రత్యేకంగా ప్రస్తావించారు.

# అనారోగ్యంతో మృతి చెందిన ఎస్ఎఫ్ఏ కార్మికునికి సహాయం అందించిన కార్మికులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మూసాపేట్ సర్కిల్ లో ఎస్ఎఫ్ఏ గా విధులు నిర్వహిస్తున్న అరుణ్ కుమార్ అనారోగ్యంతో మరణించారు. బుధవారం మూసాపేట్ డిప్యూటీ కమిషనర్ సేవ్ ఇస్లావత్ అరుణ్ కుమార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు .. తదనంతరం హెల్త్ అండ్ శానిటేషన్ ఉద్యోగులు 52000 వేల రూపాలను వారి కుటుంబ సభ్యులకు డీసీ చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అధికారి డా.కార్తీక్ , ఏఎంసీ టీకే ప్రభాకర్, ఎస్ ఎస్ నిరంజన్ ,జవాన్లు షైక్ అహ్మద్, యాదగిరి, పోచయ్య ఎస్ ఆర్ పి సురేష్, యూనియన్ నాయకులు చిరు నీలం, అశోక్ రూబీన్, సుభాష్ గౌడ్, వీరాస్వామి, నర్సింహా, శివ కుమార్, నాగరాజు, నరేందర్ భూపాల్, దామోదర్, దయాల్ సింగ్, రాజు, నాగబాబు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరాపార్క్ పరిసరాల్లో చిరు వ్యాపారులకు ఉపశమనం



ముషరాబాద్ మేజర్ న్యూస్ : ఇందిరాపార్క్ సమీపంలో వ్యాపారం చేస్తున్న చిరు వ్యాపారులను ఇటీవల లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసులు అక్కడి నుంచి తొలగించాలని సూచిస్తూ హెచ్చరిస్తున్న విషయం తెలిసిందే. అకస్మాత్తుగా జరుగుతున్న ఈ చర్యలపై ఆందోళన చెందిన వ్యాపారులు కలిసి స్థానిక ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యను వివరించారు. వ్యాపారుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న ఎమ్మెల్యే ఈరోజు స్వయంగా ఇండిరాపార్క్ వద్దకు చేరుకుని, సంబంధిత అధికారులను అక్కడికే పిలిపించి పరిస్థితిని సమీక్షించారు. చిన్న వ్యాపారుల జీవనోపాధికి ఇబ్బంది కలిగించవద్దని, వారికి చలాన్లు వేయకుండా సహకరించాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ పోలీసులు కూడా స్పందిస్తూ ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పెట్టుకుంటే మాకు అభ్యంతరం లేదు అని తెలిపారు. నిర్దేశించిన ప్రాంతం లోపలే స్టాళ్లను ఏర్పాటు చేసుకోవాలని వ్యాపారులకు సూచించారు. నియమాలు పాటిస్తే ఎవరినీ ఇబ్బంది పెట్టబోమని పోలీసులు హామీ ఇవ్వడంతో వ్యాపారులు ఊపిరి పీల్చుకున్నారు.

# జియాగూడ కేశవస్వామినగర్ వద్ద రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన కార్వాన్ కాంగ్రెస్ నేత ఉస్మాన్ హాజ్రీ



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః జియాగూడలోని కేశవస్వామినగర్‌లో బుధవారం బల్దియా ద్వారా రూ.44లక్షల వ్యయంతో సి.సి.రోడ్డు నిర్మాణ పనులను కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ నేత ఉస్మాన్ హాజ్రీ ప్రారంభించారు. ఇక్కడి రోడ్డు నిర్మాణకోసం కాంగ్రెస్‌పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఆనంద్ ముదిరాజ్ వినతిమేరకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సిఫారసుతో సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు తగిన మోక్షం లభించిందని,అందుకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు,బల్దియా కమీషనర్ ఆర్.వి. కర్ణన్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆనంద్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్‌ఛార్జీ వినోద్ చోగ్లే,డివిజన్ అధ్యక్షులు పి. దర్శన్, నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ మాధవి, సీనియర్ నేత రూప్‌లాల్ మఖన్ తోపాలు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శీతాకాలం వేడిని పెంచే సోషియల్ రామెన్ బౌల్స్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టి, చలికాలం వాతావరణం మొదలైనందున, ప్రజలు వెచ్చదనం మరియు హాయినిచ్చే ఆహారం కోసం ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో, సోషియల్ రెస్టారెంట్‌లో లభించే రామెన్ బౌల్స్ ఈ సీజన్‌కు సరిపోయే ముఖ్యమైన వంటకాలుగా మారాయి. ఈ రామెన్ బౌల్స్ కేవలం ఆహారం మాత్రమే కాదు, అవి వెచ్చదనాన్ని, లోతైన రుచులను, చల్లటి రోజుల్లో ఆత్మీయ అనుభూతిని అందిస్తాయి. మధ్యాహ్నం అలసట నుండి రాత్రివేళ స్నేహితులతో గడిపే సమయం వరకు, ఈ రామెన్ బౌల్స్ ఈ శీతాకాలపు మూడ్‌ను సెట్ చేస్తున్నాయి. వేడి వేడి గిన్నెను చేతులతో పట్టుకుని, ఆవిరి పైకి లేస్తుంటే, ఆ రుచులను నెమ్మదిగా ఆస్వాదించడం ఈ సీజన్‌లో ఒక గొప్ప అనుభూతి.

**మీ వింటర్ స్లర్ప్ లిస్ట్ లోని ప్రత్యేక రామెన్ వంటకాలు:** రామెన్ పేరుధర (?)రుచి/వివరణనిహారి మటన్ రామెన్?590 సోషియల్ యొక్క సంతకం వంటకం. నిహారి మటన్ సూప్‌లో నెమ్మదిగా వండిన మటన్ ముక్కలు మరియు సుగంధ ద్రవ్యాలు ఉంటాయి. ఇది రిచ్‌గా, వెచ్చగా మరియు చల్లటి రాత్రులను వెచ్చగా మార్చే గొప్ప రుచిని కలిగి ఉంటుంది.పీనట్ బటర్ %d% స్మోక్ చిల్లీ రామెన్?550క్రీమీగా, నట్టిగా మరియు స్మోకీగా ఉండే రిచ్ వింటర్ కంఫర్ట్. పీనట్ బటర్, చిల్లీ ఆయిల్ మరియు క్రిస్ప్ వెజ్జీలతో స్ట్రీట్-స్టైల్ ట్విస్ట్ ఇచ్చారు. చల్లని వాతావరణానికి మరియు ఆత్మీయమైన సాంగత్యానికి ఇది సరైన ఎంపిక. (ఎంపికలు: పనీర్ / చికెన్)కేరళ ప్రాన్ స్టూ రామెన్?650శీతాకాలం కోసం ఒక వెచ్చని, తీరప్రాంతపు కౌగిలి. కొబ్బరి పాలు, రొయ్యలు , కేరళ స్టైల్ స్టూ మరియు సిల్కీ నూడుల్స్ అన్నీ కలిసి హాయిని, సంతృప్తిని ఇచ్చే అద్భుతమైన రుచిని అందిస్తాయి.కిమ్చి మోమో రామెన్?425సియోల్ నుండి నేరుగా వచ్చినట్లు అనిపించే ఆవిరితో కూడిన వేడి. ఈ బౌల్‌లో కిమ్చి రామెన్, వెజ్జీలు, పోక్ చాయ్ మరియు జ్యూసీ వెజ్ మోమోస్ ఉంటాయి. పులియబెట్టిన కిమ్చి రుచి మరియు వింటర్ కంఫర్ట్ కలిసి చల్లని రోజులకు ఇది చాలా అవసరం. (అదనపు ఎంపిక: చికెన్ మోమోస్)స్టిర్‌ఫ్రై రామెన్?495వోక్‌లో టాస్ చేసి, గోచుజాంగ్ సాస్‌తో ముద్దుపెట్టుకున్నట్లుండే క్రిస్ప్ వెజ్జీలు మరియు కొరియన్ స్టైల్ నూడుల్స్‌తో కూడిన వంటకం. ఇది బోల్డ్‌గా, స్పైసీగా ఉండి, ఉష్ణోగ్రత తగ్గినప్పుడు మీకు వేడిని ఇస్తుంది. రుచి, వేడి రెండూ కావాలనుకునే సాయంత్రాలకు ఇది సరైనది.

# డిసెంబర్ 9న బీసీల తిరుగుబాటు మహాసభ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీసీల రిజర్వేషన్లపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చేస్తున్న మోసాలకు వ్యతిరేకంగా సోనియాగాంధీ జన్మదినం (డిసెంబర్ 9) సందర్భంగా నిజామాబాదులో తిరుగుబాటు మహాసభ నిర్వహిస్తున్నామని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ పేర్కొన్నారు. 20 వేల మంది బీసీలతో సీఎం రేవంత్ రెడ్డి హటావో అనే నినాదంతో నిర్వహించే ఈ సభకు బీసీలు తరలి రావాలని కోరారు. ఈ మేరకు బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్, బీజేపీ లు పార్టీల పరంగా గ్రామపంచాయితీ ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ లో తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల తరువాత రాష్ట్ర ప్రభుత్వం రంగులు మార్చిందని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి ఒక అవగాహనతోనే బీసీలను నిండా ముంచుతున్నారని, ఈ విషయాన్ని గతంలో తాను చెప్పడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. లోక సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని చేతపట్టుకుని బీసీలకు అన్యాయం జరుగుతున్నదని పదే పదే ప్రచారం చేస్తున్నారని, ఆయన మాటలే వేదమని ప్రకటించిన రాష్ట్ర కాంగ్రెస్ నేతలు చేస్తున్న నయవంచనకు తగిన మూల్యం చెల్లించకతప్పదని ఆయన హెచ్చరించారు. బీసీ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి 9వ షెడ్యూల్లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలన్నారు. పార్లమెంట్లో ఇండియా కూటమి తరపున ప్రైవేటు బిల్లును ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ నేతలు నాగుల శ్రీనివాస్ యాదవ్, జక్కుల వంశీకృష్ణ, మల్లం రమేష్, శ్రీకాంత్, కొంగల ప్రదీప్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ 108వ జయంతి పురస్కరించుకుని నేడు హైదరాబాద్‌లో ఘనంగా నివాళులర్పణ జరిగింది. నగరంలోని నెక్లెస్ రోడ్‌పై ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, తెలంగాణ బీసీ కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్ కలిసి పుష్పాంజలి సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇందిరా గాంధీ గారి అసాధారణ నాయకత్వాన్ని, దేశ సేవాప్రతిభను స్మరించుకున్నారు. దేశ ఐక్యత, జాతీయ భద్రత, అభివృద్ధికి ఆమె చూపిన దూరదృష్టి ఇప్పటికీ తరతరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. మహిళ సాధికారత, సామాజిక న్యాయం, వెనుకబడిన వర్గాల పురోభివృద్ధి కోసం చేసిన కీలక కృషిని ఇద్దరు ఛైర్మన్లు ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి నియోజకవర్గానికి చెందిన వివిధ డివిజన్లలో లబ్ధిదారులకు మంజూరైన 'సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్)' చెక్కులను,ఎల్ ఓసీ పత్రాలను బుధవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఇందులో మచ్చబొల్లారం 133వ డివిజన్ కు చెందిన బి.శివరాణి %-% రూ10,500, దుగ్గి ప్రభాకర్ %-% రూ 60,000, జి.చంద్ర శేఖర్%-%రూ 60,000, బట్టి రాజు %-% రూ 51,000, టి.అనురాధ %-% రూ13,500, నేరేడ్‌మెట్ 136వ డివిజన్ కు చెందిన బోడా పద్మ సాయి %-% రూ 30,000, యు.చింతయ్య %-% రూ 39,000,బురుగుల జ్యోతి %-% రూ 11,000, మౌలాలి138 వ డివిజన్ కు చెందిన అస్మా సుల్తానా- రూ 13,500, మల్కాజిగిరి 140వ డివిజన్ %- -% పి.జయం తిలాల్ %-% రూ 2,00,000 ఎల్ ఓసీ పత్రాన్ని ఎమ్మెల్యే చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మోనార్ భాగ్యానంద్ రావు, జేఏసీ వెంకన్న, అమీనుద్దీన్, వంశీ ముది రాజ్, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, గౌలికర్ దినేష్ కుమార్, మహేష్ గౌడ్, నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

# వేడుక



సిటీసెంట్రల్ లైబ్రరీలో సంస్థ కార్యదర్శి పి.పద్మజ పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఛైర్మెన్ కే.ఉపేందర్‌రెడ్డి, ఉద్యోగులు మాధవరం సుబ్బలక్ష్మి,ఎల్.చంద్రకళ, ప్రతిభారెడ్డి, సీతామహాలక్ష్మి తో పాటు సంస్థ పరిధిలోని అన్ని శాఖా గ్రంథాలయాల ఉద్యోగులు పాల్గొని పద్మజకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.సుగ్రీవ, ఇతర ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్ .

## 'కోదాటి' స్ఫూర్తిని కొనసాగిస్తాం-ఛైర్మెన్ ఉపేందర్ రెడ్డి



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : గ్రంథాలయ ఉద్యమకారుడు కోదాటి నారాయణరావు 24వ వర్ధంతిని పురస్కరించుకుని సిటీసెంట్రల్ లైబ్రరీ ప్రాంగణంలో ఉన్న కోదాటి విగ్ర హానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు సంస్థ ఛైర్మెన్ కే.ఉపేందర్‌రెడ్డి.ఈ కార్యక్రమంలో అవినాశ్ శాస్త్రి, వెంకటేశ్ యాదవ్ ,మహేందర్,రాంమోహన్, కృష్ణారెడ్డి, ఏ.శ్రీకాంత్‌యాదవ్,రేణుక, ఉ మ,మహేశ్వరి, అమరావతి,భాగ్యాగౌడ్, రాజేష్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.కోదాటి స్ఫూర్తిని కొనసాగిస్తామని ఛైర్మెన్ పేర్కొన్నారు.

# డిమాండ్




జాబ్ క్యాలెండర్ వేయాలంటూ నిరుద్యోగు యువత సిటీసెంట్రల్ లైబ్రరీలో ముగ్గులు వేసి నినాదాలు చేసారు.ఒక్కక్క ఉద్యోగ నోటిఫికేషన్ కాకుండా అన్నిరకాల ఉద్యోగాలకు నోటిఫికేషన్లకు నోటిఫికేషన్లు ఎప్పుడు వేస్తారో ముందుగా జాబ క్యాలెండర్ ప్రకటిస్తే నిరుద్యోగ యవత ప్రిపేర్ అయ్యేందుకు సులువుగా ఉంటుందని నిరుద్యోగ యువత పేర్కొన్నారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## లైబ్రరీ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి-పి.చంద్రయ్య



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : లైబ్రరీ రిటైర్డ్ ఉద్యోగులకు వెంటనే పింఛన్ చెల్లించాలని గ్రంథాలయ పెన్సనర్స్ సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు పి.చంద్రయ్య డిమాండ్ చేసారు. ఈనెల పింఛన్ రాకపోవడంతో 168మంది రిటైర్డ్ ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. షుగర్, బీపీ ఇతర అనారోగ్యసమస్యలతో రిటైర్డ్ ఉద్యోగులు బాధపడుతున్నారని పింఛన్ అందక ఉద్యోగులు ఆర్థిక వెసులుబాటు లేక అవస్థలు పడుతున్నారని వాపోయారు. ప్రతినెల 1న రావాల్సిన పింఛన్ ఇప్పటి వరకు రాలేదని అన్నారు. సంస్థ సిబ్బంది ప్రయత్నాలు చేస్తున్నా ప్రభుత్వం నుండి స్పందన రావడం లేదన్నారు. సమయానికి పైసలు అందకపోతే అనారోగ్యాలతో రిటైర్డ్ ఉద్యోగులు తనువు చాలించే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఆలస్యం చేయకుండా పింఛన్ వెంటనే చెల్లించాలని కోరారు.

సూర్య
www.suryaa.com



# సూర్యాపేట జిల్లాకు, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్ఆర్ ఎస్ పి) రెండవ దశ కాలువకు బి.ఎన్ రెడ్డి పేరు పెట్టాలి..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రజల విముక్తి కోసం సర్వం త్యాగం చేసిన ప్రజాయోధుల త్యాగాలను ఆదర్శాలను విస్మరిస్తే ఎంతటి నాయకులైన ప్రభుత్వాలైన పతనం కాక తప్పదని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక (టీఎస్ డీఎఫ్) రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ హెచ్చరించారు. అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్), అఖిలభారత వ్యవసాయ కార్మిక సమాఖ్య (ఏఐఏ డబ్లుఎఫ్) రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద మహాధర్నాను ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య అధ్యక్షతన జరిగింది. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వమని చెప్తున్న రాష్ట్ర రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆచరణలో తెలంగాణ ప్రజల విముక్తి కోసం జీవితాలను అర్పించి అనేక నిర్బంధాలను అణిచివేతలను తట్టుకొని నీతిగా నిజాయితీగా విలువలకు కట్టుబడి పనిచేసిన వీర తెలంగాణ రైతాంగ ఉద్యమ యోధులను చరిత్రను కాలరాసే ప్రయత్నం చేస్తున్నారని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే శ్రీరాంసాగర్ రెండవ దశ కాలువకు ఏమాత్రం సంబంధంలేని మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పేరును ప్రకటించడం అని ఇంతకంటే సిగ్గుమాలిన చర్య మరొకటి లేదని అన్నారు. నైజాం రజాకార్ల ఆగడాలకు ఎదురొడ్డి గ్రామ స్వరాజ్యాలను ఏర్పాటు చేసి ప్రజల్లో చైతన్య నింపి భూమి బుక్తి విముక్తి కోసం నిరంతరం పనిచేసి సాధించిన గొప్ప వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి అని ఆయన నాయకత్వంలో వేలాదిమంది ఎర్ర జెండా పట్టుకుని ఎదుఠెడ్డి పోరాడాలని ఈ క్రమంలో తెలంగాణ ఉనికి అస్తిత్వం నిలబడిందని అందులో భాగంగానే నేటికీ తెలంగాణ ప్రాంతంలో చైతన్యం ప్రశ్నించే తత్వం ముందుకు సాగుతున్నదని అలాంటి వీరుల చరిత్రను ఆదర్శాలను భవిష్యత్తు తరాలకు అందించాల్సిన గురు తరమైన బాధ్యత పాలకులపై ఉన్నది అన్నారు. కానీ రాజకీయాలను వ్యాపారంగా మార్చుకొని విలువలకు తిరోధకాలిచ్చి త్యాగధనుల ఆదర్శాలను విలువలను తుంగలో తొక్కే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవరిస్తున్నదని ఈ పద్ధతులను మానవకపోతే ప్రజలే గుణపాఠం చెప్తారని హెచ్చరించారు ఇప్పటికైనా వరంగల్ నల్లగొండ ఖమ్మం ఉమ్మడి జిల్లాలకు సాగు త్రాగునీటి కోసం చట్టసభలలో వీధులలో పోరాటాల నిర్వహించి శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువ నిర్మాణం ద్వారా 4:30 లక్షల ఎకరాల కు సాగునిరు అందించి ప్రజలకు త్రాగునీరు అందించే కృషి చేశారని అందుకని ఆ కాలువకు బిఎన్ రెడ్డి పేరు నామకరణం చేయాలని సూర్యాపేట జిల్లాకు బి.యన్.రెడ్డి జిల్లాగా మార్చాలని ట్యాంక్ బండ్ పై కాంస్య విగ్రహం, ఐదు ఎకరాలు కేటాయించి స్మృతి వనం ఏర్పాటు చేయాలని పాఠ్యాంశాలలో చేర్చాలని తద్వారా ప్రభుత్వం తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు. శ్రీరామ్ సాగర్ రెండో దశ కాలువకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన పేరును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో బిఎల్ఎఫ్ రాష్ట్ర చైర్మన్ నల్ల సూర్య ప్రకాష్,సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లు నాగార్జున రెడ్డి, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న,ఏఐకేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పెద్దారపు రమేష్,హైకోర్టు న్యాయవాది నరసింహారావు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్రాలు నాయకులు వరికుప్పల వెంకన్న,గోనె కుమారస్వామి జక్కుల వెంకటయ్య,వనం సుధాకర్,వంగల రాగసుధ,ఎన్ రెడ్డి హంసారెడ్డి,తుకారాం నాయక్,షేక్ నజీర్,గడ్డం నాగార్జున,మంద రవి, కుసుంబ బాబురావు,చాకలి ఐలమ్మ మనవరాలు శ్రీమతి శ్వేత, గుండెబోయిన చంద్రయ్య,కొత్తగట్టు మల్లయ్య,బి.ఎన్ రెడ్డి కుమారుడు భీమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,మేన అల్లుడు మల్లు కపోతం రెడ్డి, మేనకోడలు పాతూరి కరుణ,ప్రజా సంఘాల నాయకులు కన్నం వెంకన్న,పల్లె మురళి,తుడుము అనిల్ కుమార్,కర్ర రాజిరెడ్డి,అంగడి పుష్ప,కంచె వెంకన్న,కనకం సంధ్య, మాస్ సావిత్రి,పోతుగంటి కాశి, జబ్బర్ నాయక్ ,తాంద్ర కళావతి లతోపాటు వందలాది మంది పాల్గొన్నారు.

# పటోలా ఆర్ట్స్ వస్త్ర ప్రదర్శన ప్రారంభించిన ఫ్యాషనిస్టా కోయల్ చందక్




సోమాజిగూడ/మేజర్ న్యూస్: బంజారాహిల్స్‌లోని రోడ్ నెంబర్ 1లో గల లేబుల్స్ పాప్-అప్ స్పేస్‌లి లో ఏర్పాటైన డి సన్స్ పటోలా ఆర్ట్స్ వస్త్ర ప్రదర్శనలి నగర సోషలైట్, ఫ్యాషనిస్టా కోయల్ చందక్ బుధవారం నాడు ప్రారంభించారు. "విభిన్నమైన పటోలా ఆర్ట్ చీరలు, పటోలా హ్యాండ్లూమ్, సిల్క్ వస్త్రో త్పత్తులను ఒకే వేదికలో ప్రదర్శించడం అభినందనీయమని ఆమె అన్నారు. నేరుగా వీవర్ నుండి వినియోగదారునికి అందించేందుకు ఏర్పాటైన ఈ ప్రదర్శన ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని కోయల్ చందక్ కోరారు. డి సన్స్ పటోలా ఆర్ట్స్ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ నెల 23వ తేదీ వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో సాంప్రదాయ వస్త్రాలు, చేతితో తయారు చేసిన ప్రత్యేక వస్త్రోత్పుల కలెక్షన్ వేదికగా పటాన్ పటోలా, బంధాని, బనారసి, పైథాని, కాశ్మీరీ, మహేశ్వరి, కాంచీపురం, గద్వాల్, లక్నోవి, అజ్రాక్ చీరలు, సూట్లు మరియు కుర్తీలు, డ్రెస్ మెటీరియల్, ఆభరణాలు, బెడ్‌షీట్‌లు వంటి ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయన్నారు. నేత కార్మికులను ప్రోత్సహించడం తో పాటు చేనేత పరిశ్రమకు మార్కెట్‌ను అందించడమే ఈ ఎగ్జిబిషన్ ప్రధాన సామాజిక లక్ష్యం అని ఆయన తెలిపారు.

# క్రీడల్లో ప్రతిభచాటిన గీతం విద్యార్థులు

**- వివిధ క్రీడలలో బంగారు, రజత పతకాలు కైవసం -అభినందించిన గీతం ఉన్నతాధికారులు**




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం, హైదరాబాదులోని విద్యార్థులు వివిధ క్రీడా పోటీలలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శిస్తూ సంస్థకు కీర్తిని తెచ్చి పెడుతున్నారు. ఆయా ఈవెంట్లలో పతకాలను గెలుచుకుని ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. చెన్నైలోని జేఎన్ఎల్ఎస్ లో జరిగిన 'ది చీఫ్ మినిస్టర్స్ ట్రోఫీ గేమ్స్' రాష్ట్ర స్థాయి పోటీలలో సీఎస్ఈ తొలి ఏడాది విద్యార్థి మందలపు శ్రీశాంత్ స్ట్రీట్ ఫైటర్ 6లో రజత పతకాన్ని సాధించారు.మరో అద్భుతమైన విజయంలో, బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థి రుషికేశ్ మార్కా, హైదరాబాదు లోని హైటెక్ సిటీలో నిర్వహించిన వీవైబీ యాక్టివ్ సీనియర్ టోర్నమెంట్ 2025-26లో (బ్యాడ్మింటన్) పురుషుల సింగిల్స్ లో బంగారు పతకాన్ని గెలుచుకున్నారు. అదే టోర్నమెంటులో పురుషుల డబుల్స్ లో బీబీఏ (ఎఫ్ఎం) తొలి ఏడాది విద్యార్థి ఆయుష్ తో కలిసి రజత పతకాన్ని కూడా సాధించారు. వీటిని అదనంగా, ఇటీవలే బీ.ఆర్క్. మొదటి సంవత్సరం విద్యార్థిని ఆశ్రిత రాజు దాట్ల, భారతీయ పికిల్ బాల్ జాతీయ పోటీలలో 18 ఏళ్ల బాలికల రాష్ట్ర జట్టు ఈవెంటులో బంగారు పతకాన్ని గెలుపొందిన విషయం విదితమే. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, డైరెక్టర్, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అండ్ డీన్-కోర్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ వి.ఆర్. శాస్త్రి, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, క్రీడల విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. నారాయణరావు చౌదరి విజేతలను అభినందించడంతో పాటు వారి నిబద్ధత, కృషి, క్రీడా నైపుణ్యాన్ని ప్రశంసించారు. ఈ విజయాలు విభిన్న అథ్లెటిక్ విభాగాలలో క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించడానికి, యువ ప్రతిభను పెంపొందించడానికి గీతం అంకితభావాన్ని ప్రతిబింబిస్తున్నాయి.

# కోచింగ్ ది కోచ్ ప్రచారం ప్రారంభం




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : వంట నూనె కొనుగోలు చేసే సమయంలో ప్యాక్‌పై పేర్కొన్న నికర పరిమాణాన్ని తప్పనిసరిగా తనిఖీ చేయాలన్న సందేశంతో, ప్రముఖ వంట నూనె బ్రాండ్ ఫ్రీడమ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ తమ కొత్త 'కోచింగ్ ది కోచ్' ప్రచారాన్ని అధికారికంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో భారత క్రికెట్ జట్టు మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్ ప్రధాన పాత్రలో కనిపిస్తూ, డిఆర్ఎస్ (డెసిషన్ రివ్యూ సిస్టమ్) పిఆర్ఎస్ (ప్యాక్ రివ్యూ సిస్టమ్) భావనలతో వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం, ఒక లీటర్ సన్‌ఫ్లవర్ ఆయిల్ పౌచ్‌లో కనీసం 910 గ్రాముల నూనె తప్పనిసరిగా ఉండాలి. కానీ మార్కెట్లో కొన్ని బ్రాండ్లు 1 లీటర్‌లాగా కనిపించే ప్యాక్‌లను 800, 870 గ్రాముల నూనెతో విక్రయిస్తున్నట్టు పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. పౌచ్ ఫిల్మ్‌తో కలిపి ఒక లీటర్ ప్యాక్ యొక్క స్థూల బరువు సుమారు 918 గ్రాములు ఉండాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో, నూనె కొనే ప్రతిసారీ ప్యాక్‌ను తిప్పి, దానిపై ముద్రించిన నికర పరిమాణాన్ని పరిశీలించాలన్నది ఈ ప్రచార ప్రధాన లక్ష్యం. "రూపాన్ని చూసి కొనొద్దు, పరిమాణం చూసి కొనండి" అనే సందేశాన్ని రాహుల్ ద్రవిడ్ అందిస్తున్నారు. ఫ్రీడమ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ మాత్రం ప్రతి 1 లీటరు పౌచ్‌లో 910 గ్రాముల శు ద్ధి చేసిన నూనె ఉంటుందని హామీ ఇస్తోంది.

"కొనుగోలు చేసే ముందు తనిఖీ చేయండి%ొ% సరైనదాన్ని ఎంచుకోండి%ొ% ఫ్రీడమ్‌ను ఎంచుకోండి" అనే ట్యాగ్‌లైన్‌ను సంస్థ ప్రచారం చేస్తోంది. ఫ్రీడమ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ ఉత్పత్తులు 101 నాణ్యత పరీక్షలు, అధునాతన రిఫైనింగ్ సాంకేతికతతో తయారవుతాయని, మోసపూరిత ప్యాకేజింగ్ పద్ధతులను అరికట్టడమే కొత్త దశ ప్రచార లక్ష్యమని సంస్థ చెబుతోంది. జెమిని ఎడిబుల్స్ వ్యాఖ్యలు జెమిని ఎడిబుల్స్ , ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (సేల్స్ , మార్కెటింగ్) పి. చంద్రశేఖర రెడ్డి మాట్లాడుతూ

"మా ప్రచారం వినియోగదారుల హక్కులపై మన బాధ్యతను ప్రతిబింబిస్తుంది. పౌచ్‌లో ఎంత నూనె ఉందో చెక్ చేయడం చాలా ముఖ్యం. చాలా బ్రాండ్లు తక్కువ పరిమాణంలో నూనె ఇచ్చే అవకాశముంది. మా ఫ్రీడమ్ పౌచ్‌లలో మాత్రం ప్రతి లీటర్‌కు 910 గ్రాముల వంటనూనె ఉంటుందని హామీ ఇస్తున్నాం" అని తెలిపారు. "ప్యాక్‌లో నూనె తగ్గకూడదు" మార్కెటింగ్ హెడ్ చెతన్ పింపాల్‌ఖుటే జెమిని ఎడిబుల్స్ హెడ్ మార్కెటింగ్, చేతన్ పింపాల్‌ఖుటే మాట్లాడుతూ %-

%"ఆహారంలో నూనె తక్కువగా ఉండాలి, కానీ ప్యాక్‌లో తగ్గకూడదు. చాలా మంది వినియోగదారులు పరిమాణం చూడకుండా ప్యాక్ రూపాన్ని చూసి కొనుగోలు చేస్తున్నారు. ఇది నేరుగా వారికే నష్టం. 1 లీటర్ పౌ?? అంటే తప్పనిసరిగా 910 గ్రాములు ఉండాలి. ఆ కొలత అందుకోనప్పుడు వినియోగదారు తమ డబ్బుకు విలువ కోల్పోతారు. అందుకే 'ప్యాక్ తిప్పి చదవండి' అని మేము చెప్పుతున్నాం" అన్నారు.

# ప్రపంచ సిఓపిడి దినోత్సవం

**ఈ వ్యాధి ఇకపైనా పొగతాగేవారికే కాదు- ఇంటి పొగ, ట్రాఫిక్ కాలుష్యం, నాసిరకైన గాలే ప్రధాన కారణాలు - కేర్ వైద్యుల హెచ్చరిక**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ప్రతి సంవత్సరం నవంబర్ మూడవ బుధవారం ప్రపంచ సిఓపిడి దినోత్సవాన్ని జరుపుకుంటుంది. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఆరోగ్య నిపుణులు సిఓపిడి అనే దీర్ఘకాలిక, ముందుకు పెరిగే ఊపిరితిత్తుల వ్యాధి గురించి ప్రజల్లో మరింత బలమైన అవగాహన అవసరమని చెబుతున్నారు. ప్రస్తుతం ఇది భారతదేశంలో వేగంగా పెరుగుతున్న పెద్ద ప్రజారోగ్య సమస్యలలో ఒకటి. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 30 లక్షల మంది సిఓపిడి కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ వ్యాధి మరణాలకు మూడవ ప్రధాన కారణంగా నమోదైంది. భారత్‌లో ఎక్కువ కాలుష్యం, పొగాకు వినియోగం, చెరకు పొయ్యిలు/బయోమాస్ ఇంధనం వాడకం, పట్టణాల్లో ట్రాఫిక్, పొగమంచు వంటి పరిస్థితులు కారణంగా దేశం సిఓపిడి భారంలో ప్రపంచంలో అగ్రస్థానాల్లో ఉందని నివేదికలు చెబుతున్నాయి. భారతదేశంలో 40 ఏళ్లు దాటిన వారిలో ఎక్కువగా కనిపించే సిఓపిడి వ్యాధి ప్రధానంగా ధూమపానం కారణంగా వస్తుంది. అయితే, గ్రామీణ మరియు సెమీ-అర్బన్ ప్రాంతాల మహిళల్లో, ఇళ్లలో వంటకు ఉపయోగించే బయోమాస్ ఇంధనాల నుండి వచ్చే పొగ కూడా ఈ వ్యాధికి కీలక కారణంగా మారుతోంది. హైటెక్ సిటీలోని కేర్ హాస్పిటల్స్ సీనియర్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్టు డాక్టర్ సతీష్ సి. రెడ్డి మాట్లాడుతూ, సెకండ్‌హ్యాండ్ పొగ, ట్రాఫిక్ కాలుష్యం, పారిశ్రామిక ధూళి, నిర్మాణ పనుల్లో వచ్చే చిన్న చిన్న దుమ్ము కణాలు, పుప్పొడి (పాలెన్ అలెర్జీ), జన్యుపరమైన కారణాలు, అలాగే పూర్వం చికిత్స పొందిన క్షయ రోగ చరిత్ర కూడా సిఓపిడికి కారణమవుతాయని తెలిపారు. "ఈరోజుల్లో భారతదేశంలో వాయు కాలుష్యం పెరగడం, ఇంకా బయోమాస్ ఇంధనాల వినియోగం కొనసాగడం వల్ల సిఓపిడిను కేవలం స్మోకర్స్ వ్యాధిగా చూడడం సరైంది కాదు" అని డాక్టర్ సతీష్ స్పష్టం చేశారు. సిఓపిడి పూర్తిగా తగ్గకపోయినా, సరైన సంరక్షణతో నియంత్రించుకోవచ్చు. ప్రస్తుతం భారతీయ వైద్యులు ముఖ్యంగా ఇన్హేలర్లు, ధూమపానం మాన్పించే కార్యక్రమాలు, పల్మనరీ రీహాబిలిటేషన్, అలాగే తీవ్రమైన పరిస్థితుల్లో ఎన్ఐవి/ బైపాప్ వంటి విధానాలను ఉపయోగిస్తున్నారు. కాబట్టి నివారణ చాలా ముఖ్యం. "పొగాకు ధూమపానం మానేయడం, బయోమాస్ ఇంధన పొగ నుండి దూరంగా ఉండడం ద్వారా సిఓపిడిని పెద్దపాళ్ళలో నివారించవచ్చు. డాక్టర్లు సూచించిన మందులు సమయానికి వాడటం, ఇన్హేలర్ సరిగ్గా ఉపయోగించడం, అలాగే అవసరమైన టీకాలు వేయించుకోవడం వలన వ్యాధిని నియంత్రించడంతో పాటు ఆసుపత్రిలో చేరే అవకాశాలు తగ్గిస్తాయి" అని డాక్టర్ రెడ్డి తెలిపారు. ప్రపంచ సిఓపిడి దినోత్సవాన్ని ప్రతీ సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా గ్లోబల్ ఇనిషియేటివ్ ఫర్ క్రానిక్ అబ్స్ట్రక్టివ్ లంగ్ డిసీజ్ నిర్వహిస్తోంది. ఈసారి థీమ్ "శ్వాసలోపం వస్తుందా? సిఓపిడి గురించి ఆలోచించండి".

# ముగ్గుల పోటీ




చిక్కడపల్లి లో లైబ్రరీ వారోత్సవాల సందర్భంగా ముగ్గుల పోటీలు చిత్ర లేఖన పోటీలు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.స్టూడెంట్స్ తో పాటు ప్రవల్లిక ఉమా ముగ్గులు వేశారు. సుబ్బలక్ష్మి చంద్రకళ ప్రతిభారెడ్డి కార్యక్రమాన్ని సమన్వ యముచే శారు.వరప్రసాద్ మహేష్ గౌడ్ నరేంబర్ కవిత తదితరులు పాల్గొన్నారు **:ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# యువతలో టెక్నాలజీ నైపుణ్య అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వ కృషి

## అనుసరిస్తున్న ఇతర ప్రభుత్వాలు : రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు




హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా యువతలో నైపుణ్యాభివృద్ధిని పెంచడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటుతో పాటుగా ఐటిఐ పాలిటెక్నిక్ ఇనిస్టిట్యూట్లను, అడ్వాన్స్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్స్ గా మార్చినట్లు 2100 కోట్ల వ్యయంతో యువత నైపుణ్యాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం కేటాయించిందని రాష్ట్ర ఐటీ ఎలక్ట్రానిక్స్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియాలో బుధవారం న జరిగిన నాల్గవ స్కిల్ స్నాతకోత్సవానికి ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఆధునిక టెక్నాలజీలైన రోబోటిక్స్, ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్సు ఆటోమేషన్, లతో పాటుగా సాంప్రదాయ నైపుణ్యాలైన కార్పెంటరీ, ప్లంబింగ్, ఎలక్ట్రిమోనిక్స్ తదితర రంగాల్లో యువతకు ట్రైనింగ్ ఇస్తున్నట్లు, ఇందుకోసం ఐఐటీ ఐ ఎస్ బిలాంటి సంస్థల్లోని నిపుణులతో సలహాలు తీసుకోవడంతో పాటుగా, బ్యాంకింగ్, ఫైనాన్స్,టూరిజం తదితర రంగాల్లో నైపుణ్య%శీ% వున్న యువత ఉపాధి కోసం టాటా, టిసిఎస్ తదితర సంస్థల తోడ్పాటు కూడా తీసుకున్నామని, తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ఈ కృషిని ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అనుసరిస్తున్నాయని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఒక ఐడియా ప్రపంచాన్నే శాసిస్తున్న టెక్నాలజీగా మారడానికి నేటి ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్స్, చాట్ జి పి టి, లని, వీటిని ఉపయోగించేవారు వాటి తయారీపై పరిశోధనలు చేస్తే మరిన్ని కొత్తవి పుట్టుకొస్తాయన్నారు సమావేశంలో మరొక అతిధిగా హాజరైన మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ జయప్రకాశ్ నారాయణ మాట్లాడుతూ, నైపుణ్యమంటే సమాజానికి అవసరమయ్యే వస్తువులను ఉత్పత్తి చేస్తూ వంద మందికి ఉపాధి కలిగించాలన్నారు. నేడు విద్యార్థులు తీసుకుంటున్న డిగ్రీలు సమాజాభివృద్ధికి పనికి రావడం లేదని, అతనిలో క్రిటికల్ థింకింగ్, లీడర్ షిప్ క్వాలిటీస్, సమయ నిర్వహణ, పరిశోధనాత్మక విశ్లేషణ, సృజనాత్మకతతో వుండే నూతన ఆవిష్కరణలు, టీం వర్క్ , ఎఫెక్టివ్ కమ్యూనికేషన్స్ లాంటి స్కిల్స్ లేనపుడు ఏ కంపెనీలు ఆ డిగ్రీ పత్రాలకు విలువ ఇవ్వవు కనుక చదువుకున్న యువత సమాజనికి అవసరమయ్యే నూతన ఆవిష్కరణలను రూపొందించినపుడు గౌరవం ఉంటుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగమే వస్తుందనే ఆలోచనతోనే విద్యార్థులు చదువుతున్నారని, సమాజాన్ని తమ బోధనల ద్వారా, పరిశోధనల ద్వారా మార్చిన ప్రపంచ మేధావులెవరూ ప్రభుత్వ ఉద్యోగులు కారని, మనిషి సమస్యలతో కన్నీళ్లు కార్చకుండా వుండే సృజనాత్మక ఆలోచనలతో పరిష్కరించే స్కిల్స్ ను విద్యార్థులకు కాలేజీలోనే బోధించాలన్నారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర రావు మాట్లాడుతూ... సుమారు 13



ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీల్లోని 960 మంది యువతకు ఎలక్ట్రికల్ వెహికల్స్, సోలార్ టెక్నాలజీ, డేటా సైన్సెస్ తదితర ఎమర్జింగ్ టెక్నాలజీలపై నైపుణ్య సంబంధమైన శిక్షణ ఇచ్చామని, భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ , స్కిల్ ఇండియా తోడ్పాటుతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. స్నాతకోత్సవంలో ఈ రోజు ఇచ్చిన సర్టిఫికెట్స్ ద్వారా ఈ రోజు నుండి వీరంతా బీమెకానికల్ ఇంజనీర్లుగా , కంప్యూటర్ ఇంజనీర్లు అయ్యారన్నారు. సమావేశంలో జయప్రకాశ్ నారాయణ ఇంజనీరింగ్ కాలేజీల ఛైర్మెన్ రవి కుమార్, ఎం.జి.ఐ టి ప్రిన్సిపాల్ చంద్రమోహన్ రెడ్డితో పాటుగా పలు కాలేజీల ప్రిన్సిపాల్స్ , ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు. ఫ్యాకల్టీ డెవలప్ మెంట్ ప్రోగ్రాం సెల్ రెండు రోజుల పాటు ఆర్టిఫిసియల్ ఇంటిలిజెన్సు, డిజిటల్ టెక్నాలజీస్ పై నిర్వహించిన హ్యాక్ థాన్ లో గెలుపొందిన విద్యార్థులకు మంత్రి శ్రీధర్ బాబు, జయ ప్రకాష్ నారాయణ సర్టిఫికెట్లు ప్రధానం చేసారు. సమావేశంలో ఎఫ్. డి. పి సెల్ హెడ్ పి. సాయి కిషోర్, ఎస్కి సిబ్బంది లక్ష్మి కాంత రావు, డాక్టర్ పి రాజారావుతో పాటుగా పలు డివిజన్లకు చెందిన హెడ్స్ ఆఫ్ డిపార్ట్ మెంట్స్, పలు కాలేజీల విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదలకు వైద్య సేవలకు ప్రాముఖ్యత -స్వచ్ఛంద సంస్థలకు ప్రోత్సాహం

## మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్





సీతాఫలమండి, మేజర్ న్యూస్: నిరుపేదలకు వైద్య సేవలకు అధిక ప్రాముఖ్యతను కల్పిస్తామని, విద్య, వైద్య రంగాలను పేదలకు చేరువలో నిలుపుతామనరి సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సీతాఫలమండిలోని వాసవి డయగ్నస్టిక్ సెంటర్ లో బాలానగర్ లయన్స్ ఛారిటబుల్ ట్రస్ట్ సహకారంతో బుధవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం జరిగింది. అదే విధంగా ఈ కేంద్రంలో కొత్తగా నెలకొల్పిన ఎక్స్‌రే, ఈ.సీ.జీ. పరికరాల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మారావు గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ వైద్య, విద్య సదుపాయాలకు తాము ప్రాధాన్యతను ఇస్తూ కొత్తగా మూడు ఆసుపత్రులు నిర్మిస్తున్నామని తెలిపారు. ఉచిత సేవలు అందించే సంస్థలను తమ వంతు ప్రోత్సహిస్తామని పద్మారావు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నవీన్ కుమార్, ధన శేఖర్, శ్యామల్ రావు, గుండి శ్రీనివాస్, సుబోధ్ గుప్తా, మహంకాళి ఉమా మహేశ్వర్, నేతలు పుప్పల్ల వీరేశం గుప్తా, సీ.ఎస్. నరసింహ రావు, రాజ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కలెక్టర్ మనుచౌదరినిన కలిసి నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై వినతి పత్రాలు సమర్పించారు.. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రధానంగా అల్లాపూర్ డివిజన్లోని ముస్లిం గ్రేవియార్డ్ కు (యూసఫ్ నగర్ ) సంబంధించి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి పనులు వేగవంతం చేయాల్సిందిగా కోరారు. అదేవిధంగా కేపిహెచ్బి డివిజన్ లోని రమ్య గ్రౌండ్ లో టి.ఎస్ హౌసింగ్ బోర్డు ఎమ్యూనిటీస్ స్థలాన్ని హ్యాండోవర్ చేసుకుని పాఠశాల నిర్మాణానికి సంబంధించి పనులకు నిధులు మంజూరు చేసి పనులు వేగవంతం చేయాలని కోరారు. అదేవిధంగా నిరుపేదలకు ఉపయోగపడే పాఠశాల నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని కోరారు.. ఇప్పటికే పాఠశాల నిర్మాణం కొరకు పునాదులు వేసామని పనులు ముందుకు సాగక అక్కడ అస్తవ్యస్తంగా తయారైందని పాఠశాల నిర్మాణం పూర్తయితే ఎంతో మంది నిరుపేదలకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, సబియా గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు..

# ఇందిరాగాంధీ విగ్రహానికి ఘనంగా నివాళులు

## అర్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 108వ జయంతిని పురస్కరించుకుని నెక్లెస్ రోడ్డులోగల ఇందిరాగాంధీ విగ్రహానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు విచ్చేసి,ఇందిరాగాంధీ విగ్రహానికి ప్రత్యేకంగా పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్,సీతక్క,కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ,వాకిటి శ్రీహరి, దామోదర్ రాజనర్సింహ్మ, రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్,ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, ఏమ్మెల్సీలు, ఏమ్మెల్యేలు, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి,వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, కార్పొరేటర్లు, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి,సెర్ప్ సి.ఈ.ఓ. దివ్య దేవరాజన్,బల్దియా కమీషనర్ ఆర్.వి. కర్ణన్, సమాచార శాఖ కమీషనర్ సి.హెచ్. ప్రియాంకతోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు తదితరులు ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు

## టి.జి.టి.ఏ. హైదరాబాద్ జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు

### జిల్లా అధ్యక్షులుగా ఎం. ప్రేమ్‌కుమార్ ఎన్నిక...



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ (టిజీటీఏ) హైదరాబాద్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రాములు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ పాకలు ప్రకటించారు. బుధవారం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో నూతనంగా ఎన్నికైన కమిటీ కార్యవర్గం పేర్లను ప్రకటించారు. జిల్లా నూతన అధ్యక్షులు ఎం. ప్రేమ్‌కుమార్,అసోసియేట్ అధ్యక్షులుగా బిక్షపతి, జి. వెంకట్రామ్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా జ్యోతి,ప్రధాన కార్యదర్శిగా బాల శంకర్,కార్యదర్శిగా సంధ్యారాణి, సంయుక్త కార్యదర్శులుగా పాండు నాయక్,అసుదుల్లా,కృష్ణ కార్తిక, ఆర్గనైజింగ్ సెక్రెటరిలుగా ఎన్. సునీత, హేమలత, మమత, కల్చరల్ సెక్రెటరీగా నిహారిక,స్పోర్ట్స్ సెక్రెటరిగా అన్వర్,కోశాధికారిగా మహ్మద్ నయీముద్దీన్,కార్యవర్గ సభ్యులుగా ప్రేమలత,రత్నం, దండు అహల్య,పుష్పలత,లు ఏన్నికయినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, టిజీటీఏ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు విజయలక్ష్మి,శ్రీదేవి, అసోసియేట్ అధ్యక్షులు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్‌ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# అగ్రకుల పార్టీల పల్లకీ మోతలు-బీసీల ఆత్మవంచన

## ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది



హైదరాబాద్, మేజర్ న్యూస్: భారత రాజకీయ చరిత్రలో బీసీలు సంఖ్యాపరంగా అతి పెద్ద వర్గం అయినా, రాజ్యాధికారంలో వారికి దక్కుతున్న వాటా మాత్రం అత్యల్పం. కేవలం ఓట్ల కోసం చూస్తూ, అధికారానికి దూరంగా ఉంచుతున్న అగ్రకుల రాజకీయ వ్యవస్థను, అలాగే దానికి తెలిసో లేదా తెలియకో సహకరిస్తున్న బీసీ సమాజం తక్షణమే ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉంది.ఎందుకు బీసీలు ఇప్పటికీ 'సైనికులుగా' మాత్రమే మిగిలిపోతున్నారు?క్షేత్రస్థాయి శ్రమ బీసీ లది %-% లాభం మాత్రం అగ్రకులాలకుపార్టీల బలోపేతం కోసం ఇళ్లు తడుముతున్నది, గ్రామాల్లో తిరుగుతున్నది, ప్రచారాన్ని మోస్తున్నది బీసీలే. కానీ, కీలక పదవుల పంపిణీకి రాగానే అగ్రవర్ణాల నాయకుల వారసులు, బంధువులు, సన్నిహితులే ముందుకు వస్తారుబీ బీసీలు మాత్రం అడ్డంగా అనుచరుల పాత్రలోనే నిలబడిపోతారు.

**సోషల్ మీడియా వారియర్లు – ఎవరికి పోరాటం?**

సోషల్ మీడియాలో తమ పార్టీని, నాయకుడిని రక్షిస్తున్న యువత లో బీసీలే అధికం. కానీ వారు పోరాడుతున్న సిద్ధాంతంలో బీసీలకు ఎంత స్థానం? సామాజిక న్యాయం, రిజర్వేషన్లు, కులగణన వంటి అంశాలకు వారి పార్టీ ఏమంత ప్రాధాన్యం ఇస్తుంది? అనేది ఆలోచించే స్థితిలో యువత లేదు.

**పార్టీలు బీసీ వాదం'పై మీనమేషాలు కులగణనపై మౌనం**

బీసీల అసలు సంఖ్య, సామాజిక-ఆర్థిక స్థితి వెలుగులోకి వస్తే, రిజర్వేషన్లలో, బడ్జెట్‌లో, అధికారంలో బీసీల వాటా పెరుగుతుందని అగ్రకుల పార్టీలు భయపడుతున్నాయి. అందుకే కులగణనలాంటి కీలక అంశంపై చిత్తశుద్ధితో ముందుకు రావడం లేదు.

**అధికారంలో సామ మాత్రపు ప్రాతినిధ్యం..**

ముఖ్యమంత్రి, కీలక క్యాబినెట్ పదవులు, కేంద్ర మంత్రిత్వయిఈ స్థాయిలో బీసీలకు అవకాశం దొరకడం అరుదే. బీసీలు కేవలం సహాయక బాధ్యతలకే పరిమితం అవుతున్నారు.

**బీసీ సంక్షేమం:** బడ్జెట్‌లో కోతలు, అమలులో జాప్యాలు ప్రతి ఏడాది బీసీల పేరుతో బడ్జెట్ కేటాయింపులు ఉన్నా, ఆ అమలు మాత్రం నిరాశపరిచే స్థాయిలో ఉంటుంది.

బీసీ సమాజం తప్పక ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అంశాలు

**విధేయతా?' ఆత్మగౌరవమా?...** ఒక నాయకుడికి మనం విధేయులమా? లేక మన సమాజ ఆశయాలకు విధేయులమా? అనే ప్రశ్న ప్రతి బీసీ కార్యకర్త ఎదుర్కోవాల్సిన ఆత్మపరీక్ష.

**స్వయంప్రతిపత్తి గల బీసీ నాయకత్వం నిర్మాణం...** అగ్రకుల పార్టీల కృప కోసం ఎదురు చూడకుండా, స్వతంత్రంగా ఆలోచించే, ఆత్మగౌరవంతో వ్యవహరించే బీసీ నాయకత్వం పెరగాలి. రాష్ట్ర, జాతీయ స్థాయిలో బీసీల హక్కులను బలంగా వినిపించే నాయకులు అవసరం.

**విద్య –' ఆర్థిక బలం – రాజకీయ శక్తి..** ఆర్థికంగా బలపడకపోతే రాజకీయంగా బలపడలేం. అందుకే నాణ్యమైన విద్య, వ్యాపార ప్రోత్సాహం, ఉద్యోగ అవకాశాల్లో బీసీల స్థిరమైన పురోగతి అత్యవసరం.

**ఉప కులాల విభేదాలు పక్కన పెట్టి సమైక్యత...** బీసీలను విభజించి బలహీనులను చేసే ఉపకుల విబేధాలను వదిలి, 'వెనుకబడిన వర్గం' అనే ఒకే వేదికపై పోరాడే సమైక్యత అవసరం.

**ముగింపు: ఇకనైనా 'పల్లకీ మోతలు'' ఆపాల్సిన సమయం!**

బీసీలు తమ సంఖ్యాబలం, శ్రమ, రాజకీయ శక్తిని అగ్రకుల నాయకుల పల్లకీలు మోయడానికి కాదు,తమ సమాజం యొక్క ప్రాతినిధ్యం ఆత్మగౌరవం, రాజకీయ అధికారాన్ని సాధించడానికి వినియోగించాలి. ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు అడుగుతూ అనుచరులుగా ఉండటం కాదు, రాష్ట్ర రాజకీయ దిశను నిర్ణయించే 'నిర్ణేతలుగా' ఎదగాలి. ఆత్మవిమర్శ, ఆత్మగౌరవం, సమైక్యత,ఈ మూడు బీసీల భవిష్యత్తును తీర్చిదిద్దే మార్గాలు. లేకపోతే రాబోయే తరాలు కూడా ఇదే చెంచా రాజకీయాలలో చిక్కుకుని, అదే పల్లకీ మోతలను మోసే పరిస్థితి తప్పదు.

# ఇందిరకు నివాళులు అర్పించిన శేరి సతీష్ రెడ్డి



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: భారత దేశపు ఏకైక మహిళా ప్రధాన మంత్రి, భారత రత్న, ఉక్కు మహిళా ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఎస్ ఎస్ ఆర్ క్యాంప్ ఆఫీస్ లో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి...ఈ యొక్కకార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంచార్జి శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ గరీభి హటావో అనే నినాదం తో దేశం లో పేదరిక నిర్మూలం కోసం పాటుపడిన ఇందిరమ్మ,శత్రు దేశాలతో సింహ స్వప్నం లా గడగడ లాడించిన ఇందిరమ్మ, దేశ అభివృద్ధికి ఆమె చేసిన కృషి ఎంతో అభినందనీయం అని దేశం కోసం తన ప్రాణాలని సైతం అర్పించిన ఘనత తనదని భయం ఎరుగని ఉక్కు మహిళగా ప్రసిద్ధి చెందింది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో కె.పి.హెచ్.బి. డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్,దేవసహాయం రవి, ఏఎంసీ డైరెక్టర్ ఫణీంద్ర,కొమ్ము బాబు, రామక్రిష్ణ రెడ్డి, శ్రీధర్ చారి, గిరి నాయుడు, మనోజ్ కుమార్, కిరణ్, మెహబూబ్ మహిళా నాయకురాళ్ళు రేష్మ,వనజ,వాణీ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## షిర్డీ సాయిబాబా ఆలయంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రత్యేక పూజలు





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : కార్తీక మాసం చివరి రోజు పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ లోని రాజీవ్ గృహకల్ప శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని బాబాని దర్శించుకున్నారు. అనంతరం స్థానికవాసులతో కలిసి అభిషేకం, అర్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక హారతి ఇచ్చి ఆలయ పరిసరాల్లో కొంతసేపు భక్తులతో మాట్లాడుతూ. ఈ సందర్భ ంగా కార్పొరే టర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడు తూ కార్తీకమాసం ఆధ్యాత్మి కతకు ప్రతీకగా నిలుస్తోందని అన్నారు.స్థానికులు దేవాలయ అభివృద్ధి సంబంధిత అంశా లను కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా, ఇటీవలే ఆలయ మిగిలిన అభివృద్ధి పనులపై ఆలయాన్ని సందర్శించానని తెలిపారు. వీటిని పరిశీలించి సాధ్యమైనంత త్వరగా చర్యలు తీసుకుంటానని వారికి భరోసా ఇచ్చారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్నప్రసాద వితరణ లో పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, హరి, ప్రవీణ్, వెంకటేష్, నాగరాజు, రమా, నాగేందర్, ఎల్లేష్, భాగ్యలక్ష్మి, లక్ష్మి, సుధారాణి, కుమారి, రోజారాణి, దేవి, రాంబాబు, మోహన్ రావు, భద్ర, స్థానికవాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్‌బాల్ టీమ్ అండర్-17లో జాతీయ స్థాయికి ఎన్నికైన విద్యార్థులను అభినందించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరా బాద్‌నుంచి ఫుట్ బాల్ టీం అండర్-17లో జాతీయ స్థాయికి ఏన్నికైన నేపథ్యంలో రాష్ట్ర బి.సి. శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరిలు ప్రత్యేకంగా విద్యార్థులను అభినందించి,శుభకాంక్షలు తెలియజేశారు.



## రాష్ట్ర మంత్రిని కలిసిన దళిత నేతలు



అమీర్ పేట,మేజర్ న్యూస్:రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను సనత్ నగర్ నియోజకవర్గానికి చెందిన దళిత నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు.మంత్రిని బుధవారం కలిసిన వారు ఆయనను శాలువాతో సత్కరించారు.వివిధ అంశాలపై మంత్రితో చర్చించారు. దళిత సంక్షేమానికి పెద్దపీట వేయాలని కోరారు.మంత్రిని కలిసిన వారిలో ఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకుడు కిరణ్ కుమార్, పొలిమేర సంతోష్ కుమార్ తదితరులున్నారు.

## బొబ్బ నవత రెడ్డి ఆధ్వర్యంలో....కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ నేతలు



చందానగర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు కొనసాగుతున్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో,నియోజకవర్గ ఇంచార్జి,కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచనలు, సలహా మేరకు మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతరెడ్డి ఆధ్వర్యంలోబీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రటరీ మందగడ్డ విమల్‌కుమార్, ఇతర కాంగ్రెస్ నాయకులు పార్టీలో చేరారు. వారికి కేటీఆర్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం బొబ్బ నవతరెడ్డి మాట్లాడుతూ శేరిలింగంపల్లిలో భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గ్రేటర్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు బొబ్బ నవతరెడ్డి తెలిపారు.ప్రతి కార్యకర్తను కలుపుకుని ముందుకు సాగుతామని అన్నారు. అలాగే, ఈ పరిస్థితుల కారణంగా రాబోయే కాలంలో ప్రజా వ్యతిరేకత తో బీఆర్ఎస్ పార్టీలో మరిన్ని చేరికలు జరుగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో లింగంపల్లి షాప్స్ అసోసియేషన్ జనరల్ సేకరేటరీ కె.శంకర్,క్లాసికల్ డాన్స్ టీచర్ మాదాని దివ్య రెడ్డి,కె.రఘునాథ్ రెడ్డి, మిద్దెల మల్లారెడ్డి, సంగారెడ్డి, వాల హరీష్, పార్నంది శ్రీకాంత్, రవీందర్ యాదవ్, గౌస్, బాబు మల్లేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఫుట్‌బాల్‌కు ఎన్నికైన అండర్ -17 విద్యార్థులను అభినందించిన జిల్లా అదనపు కలెక్టర్ జి. ముకుందరెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్‌నుంచి ఫుట్ బాల్ టీం అండర్-17లో జాతీయ స్థాయికి ఏన్నికైన విద్యార్థులను బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ జి. ముకుందరెడ్డి ఛాంబర్‌లో ప్రత్యేకంగా జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణితోకల్సి ప్రత్యేకంగా విద్యార్థులను అభినందించి,శుభకాంక్షలు తెలియజేశారు.

# అపురూపం ఆలోచనాత్మకం దుశ్శల ఏకపాత్రాభినయం

## దుశ్శల పాత్రలో జీవించిన అలేఖ్య పుంజాల



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 19 : అభినయ తపస్వి డాక్టర్ అలేఖ్య పుంజాల మరోసారి తన నట విశ్వ సౌరభాన్ని చాటుకున్నారు. గాంధారి కుమార్తెగా, వంద మంది కౌరవులకు చెల్లెలు అయిన దుశ్శల పాత్రలో జీవించి రాణించి మెప్పించారు. బుధవారం రవీంద్రభారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో, త్రిష్ణ కూచిపూడి డాన్స్ అకాడమి, సూత్రధార్ యాక్టింగ్ ట్రైనింగ్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ సంగీత నాటక అకాడమి అధ్యక్షురాలు ప్రొఫెసర్ డాక్టర్ అలేఖ్య పుంజాల దుశ్శల ఏకపాత్రాభినయం ప్రదర్శించారు. 70 నిముషాలు పాటు నాన్ స్టాప్ అభినయ వాచకంతో ఆమె విశేషంగా ఆకట్టుకున్నారు. కూచిపూడి నాట్య గురువుగా నర్తకీమణి గా విభిన్న పాత్రలతో ప్రయోగాలు చేస్తూ తనదైన గుర్తింపు పొందిన అలేఖ్య పుంజాల ప్రత్యేక దుశ్శల పాత్రలో మంచి నటీమణి అని నిరూపించుకున్నారు. అనాదిగా స్త్రీ వివక్షకు గురవుతూనే వున్నదని, మహా భారతంలో కౌరవుల చెల్లెలిగా, గాంధారి ధృతరాష్ట్రుడి కుమార్తెగా, సైంధవుడి భార్యగా, సురథ తల్లిగా దుశ్శల ఎలా అణచివేతకు గురైందో, ఆమె పట్ల చూపించిన నిర్లక్ష్యానికి ఏ విధంగా జీవితంలో నష్ట పోయిందో, ఆమె ఆవేదనను అలేఖ్య పుంజాల కళ్ళకు కట్టేలా కొత్తకోణంలో ఆవిష్కరించి ఆలోచనలు రేకెత్తించారు. గతంలో జరిగిన ప్రదర్శన కన్నా ఈ ప్రదర్శన తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని డాక్టర్ అలేఖ్య పుంజాల వ్యాఖ్యానించారు. ఇది రెండవ ప్రదర్శన అని, దర్శకుడు వినయ్ వర్మ తనకు ఈ పాత్ర గురించి చెప్పినప్పుడు చాలా ఆసక్తికరం అనిపించి ఒక ఛాలెంజ్ గా తీసుకుని ఈ ఏకపాత్రను ప్రదర్శించినట్లు చెప్పారు. అనాదిగా మహిళలు అణచివేతకు బలవుతూనే ఉన్నారని, ఇన్నేళ్లు అయినా అన్ని రంగాల్లో రాణిస్తున్నా స్త్రీ స్వేచ్ఛ లో మాత్రం మార్పు రాలేదని ఆమె వివరించారు. పుట్టినప్పటి నుంచి దుశ్శల పూర్తిగా నిర్లక్ష్యానికి గురి కావడం, కౌరవులకు ఇచ్చిన ప్రాధాన్యత కూడా తనకు దక్కకపోవడం, సింధు రాజు సైంధవుడ్ని వివాహం చేసుకోవడం, కుమారుడు సురథ ను కాపాడుకునేందుకు అర్జునుడితో యుద్ధం వద్దని వేడుకోవడం ఇలా దుశ్శల పాత్రకు మహా భారతంలో చాలా ప్రత్యేకత ఉంది. కానీ, పాండవుల భార్య ద్రౌపదికి లభించిన గుర్తింపు దుశ్శలకు లభించలేదన్నారు. ఆహార్యం, రంగోద్దీపనం చక్కగా అద్భుతంగా కుదిరాయి. ప్రీతం చక్రవర్తి రచించగా, వినయ్ వర్మ దర్శకత్వ ప్రతిభ దుశ్శల పాత్రను తీర్చిదిద్దడంలో స్పష్టంగా కనిపించింది. అభినయంలో తనకు తానే సాటి అయిన అలేఖ్య పుంజాల వాచకంలోనూ మేటి అనిపించుకుని దుశ్శలగా ప్రశంసలందుకున్నారు. ప్రభుత్వ పూర్వ సలహాదారులు బివి పాపారావు, గోథే జెంత్ర అమితా దేశాయ్, పి. వినయ్ కుమార్, కళాకృష్ణ తదితరులు ప్రేక్షకుల్లో ఉన్నారు. విశాలి సింగ్ వ్యాఖ్యానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో ప్రఖ్యాత నర్తకీమణి మల్లికా సారాబాయి పాల్గొన్నారు.



# వార్షికోత్సవం!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ప్రగతి మహిళా సామాజిక సేవా సమితి 3 వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా.. మూడవ వార్షికోత్సవం మరియు సినీ సంగీత విభావలరి తో పాటు వివిధ వివిధ రంగాలలో సేవలందించిన అందించిన వారికి పురస్కార ప్రధాన ఉత్సవం జరుపుకోనున్నది.. కార్యక్రమానికి ప్రముఖ హాస్యబ్రహ్మ శంకర్ నారాయణ మరియు ప్రముఖ సామాజిక సేవ మరియు విశ్వ సాహితీ కళ సేవ సమితి ఉమెన్ చైర్ పర్సన్ శ్రీమతి అంజనీ కుమారి మరియు ప్రముఖ కవి విమర్శకులు రాయ రావు విశ్వేశ్వర రావు ,మరియు సాహిత్య వేత రచయిత విశ్లేషకులు గంట మనోహర్ రెడ్డి ,మరియు ప్రముఖ డాక్టర్ సుజాత, ఇందిరా బెనర్జీ గారు, ఆల్ ఇండియా రేడియో వ్యాఖ్యత బ్రాహ్మణపల్లి జ్యోతి చంద్రశేఖర్ మాజీ సర్పంచ్ గారు ,ప్రతాప్ మల్లాది గారు ప్రముఖ బిసినెస్ కన్సల్టెంట్ శ్రీ లత గారు పి ఆర్వో, జర్నలిస్టు, మంగు రాఘవరావు గారు బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ప్రత్యేక అతిథులుగా ఈ కార్యక్రమానికి విచ్చేయుచున్నారు ప్రముఖ సామాజికవేత్తవిశ్వ సాహితీ సేవ సమితి తెలంగాణ ఉమెన్ చైర్ పర్సన్ పివిపి ఆంజనీ కుమారికి విశ్వ జనని సేవ పురస్కారం ఇస్తున్నట్లు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేసినారు, శ్రీమతి సుధా కృష్ణంరాజు %ూమీూూ% ఫౌండర్ చైర్ పర్సన్, ఈ కార్యక్రమంలో సంగీత విభావరి శ్రీమతి భువన రాధ మరియు జూనియర్ బాలు నాగ శివరాం సారిధ్యం వహిస్తున్నారు, కార్యక్రమం హైదరాబాద్ చిక్కడపల్లి క్రాస్ రోడ్స్ నందు గల సిటీ కల్చరల్ హాల్ నేడు గురువారము మధ్యాహ్నం రెండు గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది అని శ్రీమతి సుధా కృష్ణంరాజు గారు మరియు కొండా రవీందర్ సంస్థ కో ఆర్డినేటర్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేసినారు ప్రముఖ గాయనే గాయకులు పాల్గొంటున్నారు

# నిరంతర సాధనతో పరిపూర్ణ కళాకారులుగా రూపుదిద్దుకోవాలి

## లికేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ కళాకృష్ణ




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 19 : యువ కళాకారులు కృషి పట్టుదలతో, నిరంతర సాధనతో పరిపూర్ణ కళాకారులుగా రూపుదిద్దుకోవాలని కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత, ప్రముఖ నృత్య గురువు డాక్టర్ కళాకృష్ణ ఆకాంక్షించారు. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో, రాష్ట్ర భాషా సంస్కృతికశాఖ, తెలంగాణ సంగీత నాటక అకాడమీ సౌజన్యంతో నవ్య నాటక సమితి వైభవంగా నిర్వహిస్తున్న 50వ అఖిల భారత సంగీత నృత్య పోటీల ఐదవరోజు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భ%శీ%గా ఆయన మాట్లాడుతూ.. ఉత్తర, దక్షిణ భారత శాస్త్రీయ సంగీత నృత్య రీతుల్లో 1961 నుంచి జాతీయ స్థాయిలో సంగీత నృత్య పోటీలను నిర్వహిస్తూ.. యువ కళాకారులను ప్రోత్సహిస్తున్న నవ్య నాటక సమితి సాంస్కృతిక రంగ సేవ అపూర్వమని కొనియాడారు. శ్రీత్యాగరాజ ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపాల్ పాండురంగ్ ముతాలిక్ మాట్లాడుతూ.. గతంలో ఈ పోటీలలో విజేతలైన అనేకమంది యువకళాకారులు నేడు లబ్ధప్రతిష్టులైన గురువులుగా రాణిస్తున్నారని తెలిపారు. హిందుస్తానీ సంగీత విద్వాంసురాలు ఆరాధనా కర్హాడే యువ కళాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రముఖ సంగీత గురువులు ఎ. శ్రీదేవి, లయప్రియ, సరస్వతి కాశిలను సమితి పక్షాన సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. సంస్థ సమన్వయ సంఘం అధ్యక్షురాలు నిష్టల సుధామాల సభకు స్వాగతం పలికిన సభలో సంస్థ అధ్యక్షులు వేమరాజు విజయకుమార్, ఆర్.ఎన్. సుధారాణి, యు.హెచ్. సత్యవాణి, నృత్య గురువులు డాక్టర్ ఇందిరా హేమ, మధుమతి కులకర్ణి పాల్గొన్నారు. అనంతర%శీ% కర్ణాటక సంగీతం జూనియర్ విభాగం లో పోటీలు జరిగాయి

# అంది దేవేందర్‌కు ఘనంగా జన్మదిన వేడుకలు

## సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో బర్త్ డే విషెస్



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : అంబర్పేట్ సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ నుండి తయ్యావుల సత్తయ్య ఆధ్వర్యంలో అంది దేవేందర్ పుట్టినరోజును మిత్రులందరు కలిసి తన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాకింగ్ మిత్రులందరు కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అలైబాలై తీసుకుంటూ మిఠాయిలు పంచుకున్నారు . అనంతరం దేవేందర్ తన పుట్టినరోజును గుర్తుపెట్టుకుని కుటుంబ సభ్యుల మధ్య తన పుట్టినరోజును వేడుకను జరిపినందుకు ఆనందం వ్యక్తం చేశారు. నా పుట్టినరోజు కార్యక్రమానికి హాజరైన మిత్రులందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మల్లేష్ గౌడ్, గడ్డమీది సత్యనారాయణ, నామాల కృష్ణ, మెరుగు మనోజ్ యాదవ్, గంగాధర్ ,తండు అంజయ్య గౌడ్ , కొండ హంశారామ్ , పద్మ పాండురంగం, దొడ్డ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కృషి

## పులిపాటి రాజేశ్ కుమార్



చార్మినార్, మేజర్ న్యూస్: బహదూర్ పురా నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఆ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ పులిపాటి రాజేశ్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ శాసనసభ సాధారణ ఎన్నికలు జరిగి రెండు సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంలో బహదూర్పుర నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పులిపాటి రాజేష్ కుమార్ అధ్యక్షతన బుధవారంనాడు నియోజకవర్గ సమీక్ష సమావేశం దూద బౌలి డివిజన్లో జరిగింది. ఈ సమావేశంలో నియోజకవర్గం లోని డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు హాజరయ్యారు. ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు బహదూర్పుర నియోజకవర్గ ప్రజలకు అందుతున్నాయా లేవా అని పార్టీ నేతలను అడిగి పులిపాటి రాజేశ్ కుమార్ తెలుసుకొన్నారు. అదే సందర్భంలో ఏ ఏ డివిజన్లో ఏ సమస్యలు ఉన్నాయో డివిజన్ కి చెందిన అధ్యక్షులతో నాయకులతోనూ అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, నేతల నుంచి వచ్చిన సూచనలు, సమస్యల గురించి ఇంచార్జ్ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్తానని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని పులిపాటి రాజేశ్ కుమార్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అనంతరం నూతనంగా టీపీసీసీ ఎలక్షన్ కమిషన్ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ గా నియమితులైనందుకు పులిపాటి రాజేశ్ కుమార్ ను బహదూర్పురా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇక్బాల్, జబ్బార్, మీర్ మహమ్మద్ అలీ, నజీర్ ఖాన్, నసీర్ ఫరూక్, హామీదుద్దీన్, గులాబ్ నబి, కుమారి జ్యోతి శెట్టి, శారద శెట్టి, అశ్వక్, అక్బర్, అహ్మద్, షాంషు, షరీఫ్, సంజయ్, తదితరులు పాల్గొన్నారు.



కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ కి చెందిన బిఆర్ఎస్ నాయకులు నజీర్ తండ్రి స్వర్గస్తులయ్యారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ..కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి , సభియా గౌసిద్దిన్ .. మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..

# దేశం కోసం ప్రాణం త్యాగం చేసిన వీరవనిత ఇందిరా గాంధీ

**మాజీ కౌన్సిలర్ ఇందిరా ప్రియదర్శిని**

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : భారతదేశం కోసం తన ప్రాణం త్యాగం చేసిన వీరవనిత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ అని నేరేడ్ మెట్ కు చెందిన మాజీ కౌన్సిలర్ ఇందిరా ప్రియదర్శిని చంద్రశేఖర్ అన్నారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు బుధవా రం ఇందిరా గాంధీ 108వ జయంతిని పుర స్కరించుకుని నేరేడ్ మెట్ చౌరస్తాలోని ఇందిరాగాంధీ విగ్రహానికి ఆమె, కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనం గా నివాళులర్పించారు. ఈ





సందర్భంగా ఆమె, కేక్ కటింగ్ చేసి పేదలకు పంపిణీ చేశా రు. అనంతరం ఆమె మాట్లాడుతూ భారత రత్న, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ తన హయంలో పేదల అభ్యున్నతికి, దేశ సంక్షే మం, అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపా రు. అణ గారిన వర్గాల ప్రజలకు ఆదర్శవంత మైన పాలన అందించారని ఈ సందర్భంగా దేశానికి ఇందిరమ్మ చేసిన సేవలను గుర్తు చేశారు. ఆమె ఆశయ సాధనకు మనమం దరం పని చేద్దామని అన్నారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పి. చంద్రశేఖర్, యాప్రాల్ చంద్ర శేఖర్, గోకుల్ కుమార్, కుట్టి శీను, రాఘవన్, ప్రభ, యాది, చెన్నారెడ్డి, మహేష్, రాజు, యాప్రాల్ కృష్ణ, సప్తగిరి కాలనీ రాజేష్, ఎం.శంకర్రావు, చార్లీ, అజయ్ కృష్ణ, నర్సింగ్ రావు, సంతోష్, సురేం ద్ర,అర్వ రాజు, మహిళా నాయకురాలు కె. సుధ, మల్లిక, సుధానాయుడు, లక్ష్మి, విజయ లక్ష్మి, కోటేశ్వరి, శ్రీలత, యూత్ నాయకులు జీడీ చరణ్, అజయ్, మౌలాలి మణికంఠ, రఘురాజ్ తదితరులు పాల్గొన్నారు

## "గరీబీ హటావో" నినాదంతో..... పేదల కోసం ఇందిరాగాంధీ అనేక పథకాలు ప్రవేశ పెట్టారు

**కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్**

మాదాపూర్,మేజర్ న్యూస్ : మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మాదాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్ బస్తీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని మారుమూల పల్లెల్లో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి నిలువ నీడనిచ్చిన పార్టీ కాంగ్రెస్ అని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యం పాలన సాగుతుందని అన్నారు. ఉక్కు మహిళగా పేరుగాంచిన వ్యక్తి ఇందిరా గాంధీ అని, దేశవ్యాప్తంగా ఆమె చేసిన సేవలను స్మరించుకుంటూ మనం ముందుకు సాగాలని అన్నారు. ఇందిరా గాంధీ మహిళా సాధికారితకోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఆమె



పాలనలో బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు సయ్యద్ గౌస్, ఏకే బాలరాజ్, మునాఫ్ ఖాన్, ఇస్మాయిల్, సాజిద్, శివ గౌడ్, ఖాజా, వెంకటేష్, ముక్తార్, లతీఫ్, జాఫర్, మహిళా నాయకులు శశిరేఖ, శ్రీజ రెడ్డి, రిజ్వాన్, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్‌జివోస్ యూనియన్ 12వ వార్షిక క్రీడా పోటీల కప్‌లను లాంఛనంగా ఆవిష్కరించిన రాష్ట్ర యూనియన్ నేతలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: టిఎన్‌జివోస్ యూనియన్ 12వ వార్షిక క్రీడా పోటీల్లో భాగంగా,హైదరాబాద్ జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో డిసెంబర్-2025లో నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు అందించే రామినేని మెమోరియల్ క్రికెట్ విన్నర్స్ కప్పు,రన్నర్స్‌కు అందించే ఆర్. రంజనా మెమోరియల్ క్రికెట్ రన్నర్స్ కప్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎస్.ఎం.హుస్సేనీలు లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి యూనిట్ అధ్యక్షులు,కార్య దర్శులు, ప్రాథమిక సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ ,డా.ఎస్.ముజీబ్‌హుస్సేనీలు మాట్లాడుతూ ఉద్యోగులమధ్య సోదరభావాన్ని పరస్పర సహకారాన్ని పెంపొందించడంలో క్రీడలు ప్రముఖ పాత్రను పోషిస్తాయన్నారు. క్రీడలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న హైదరాబాద్ జిల్లా కార్యవర్గాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు కొండల్‌రెడ్డి,నరసింహారెడ్డి,నజీర్ అహ్మద్,పర్వతాలు, సంతోష్, దాస్య నాయక్,ఖాదర్ బిన్ హసన్,పరమేశ్వర్, రాజశేఖర్, జిల్లా అధ్యక్ష,కార్యదర్శి విక్రమ్‌కుమార్,కురాడి శ్రీనివాస్, కె.ఆర్.రాజ్‌కుమార్,జె.బాల్‌రాజ్, ఈ. నరేష్,ఖాలీద్,శంకర్,ముఖీం ఖురేషి,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశం మొదటి ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

**- "ఉక్కు మహిళ చిత్రపటానికి ఘన నివాళులు"  -"మహానేత్రి సేవలను స్మరించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పారిజాత నర్సింహారెడ్డి"**

బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 19): దేశ మొట్ట మొదటి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ 108వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.
మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో బడంగ్‌పేట్ చౌరస్తాలో బి ఎం సి అధ్యక్షులు గడ్డన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో భారత తొలి మహిళా ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని, ఆ మహనీయురాలి చిత్రపటానికి ఘన నివాళు లర్పించే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, ఉక్కు మహిళా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదల కోసం భూహక్కులు కల్పించి, నివాసాల నిర్మాణానికి మార్గం చూపిన సంక్షేమ నాయకురాలు ఇందిరా గాంధీ ని పారిజాత నర్సింహారెడ్డి పేర్కొన్నారు. ఆమె తెచ్చిన పలు సంక్షేమ పథకాలు దేశ అభివృద్ధికి పునాది వేశాయని గుర్తుచేశారు. ఈ సందర్భంగా బడంగ్‌పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ప్రజాప్రతినిధులు చిన్నారులకు అరటిపండ్లు పంపిణీ చేసి జయంతి వేడుకలను కొనసాగించారు. అనంతరం పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల మీటింగ్‌లో పాల్గొని 10వ తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేసి ప్రోత్సాహం అందించారు.
ఈ కార్యక్రమంలో ఎర్మేటి అమరేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బందారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, నాయకులు నవారు మల్లారెడ్డి, సామ భాస్కర్ రెడ్డి, బాలిగాని జంగయ్య, సూర్గంటి విజయ్, పుట్టగల్ల జగన్, అయిలయ్య, రమేష్ గౌడ్, అఫ్జల్, టేకుల సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సతీష్ గౌడ్, ఇక్కే శ్రీనివాస్, గిరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీ లక్ష్మీబాయిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి

**-ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహిపాల్**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 19): ఝాన్సీ లక్ష్మీబాయిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ అన్నారు. బుధవారం ఏబీవీపీ చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో క్రిష్ణవేణి స్కూల్‌లో శ్రీశక్తి దివాస్ ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి కార్యక్రమం నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భారతదేశ స్వాతంత్ర్య సమరంలో ఝాన్సీలక్ష్మీబాయి వీరోచిత పోరాటం చేసి ఒంటి చేత్తో 14మందిని మట్టి కరిపించిన వీరవనిత అని, పరతంత్ర పాలన నుంచి స్వేచ్ఛ భారతదేశం కోసం కలలు కన్నా ఝాన్సీలక్ష్మి బాయి అని కొనియాడారు. ఈకార్యక్రమంలో నగర కార్యదర్శి హరిక, సభ్యులు అనిల్, హరికృష్ణ, ఆకాష్, , మణిదీప్, శివ, విద్యార్థులు ఉన్నారు.

## ఎంపీ నిధులతో గ్రామాల అభివృద్ధి

**-మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 19): ఎంపీ నిధులతో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు. మండల పరిధిలోని ధర్మసాగర్‌లో ఎంపీ నిధులతో సీసీ రోడ్డు పనులను బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం నిధులతో గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కేంద్ర ప్రభుత్వ నిధులతో మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారం ఎంతో అవసరమన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు అనంత్‌రెడ్డి, యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

## మద్యం కేసులో నలుగురికి ఒకరోజు జైలుశిక్ష

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 19): మద్యం సేవించి వాహనాలు నడిపిన నలుగురికి ఒక రోజు జైలు శిక్ష, రూ.1000 జరిమాన విధిస్తూ న్యాయమూర్తి తీర్పును వెల్లడించారు. ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీలో భాగంగా మద్యం సేవించి వాహనాలను నడిపిన కె.శేఖర్‌రెడ్డి, ఇనాయత్ పటేల్, చావ శ్రీకాంత్, అఫ్జల్‌లను బుధవారం చేవెళ్ల కోర్టులో హాజరు పరిచారు. న్యాయమూర్తి విజయ్‌కుమార్ ఉపాధ్యాయ పూర్తి వివరాలు తెలుసుకుని వారికి ఒకరోజు జైలుశిక్ష, జరిమాన విధించారు. వారిని రిమాండ్ తరలించారు.

## ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో లార్డ్స్ విద్యార్థులు

**"కాంస్య పతకాలు సాధించిన ప్రతిభావంతుల్ని అభినందించిన చైర్మన్, వైస్ చైర్మన్"**

బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 19):బడంగ్‌పేట్ లార్డ్స్ స్కూల్ విద్యార్థులు ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్%-%2025లో తమ ప్రతిభను చాటుకొని కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. పదోవ కాంటినెంటల్ షాట్ కాన్ కరాటే నిర్వహించిన ఈ జాతీయ స్థాయి పోటీల్లో ఎం. అక్షర గౌరీ, పి. యుతిక, కె. కోమల్, యం. రణ్‌వీర్, ఎన్. చంద్ర వర్ధన్, సి.హెచ్. శశి శ్రావణ్ పాల్గొని వివిధ విభాగాల్లో కాంస్య పతకాలను సాధించారు. వార్త తెలిసిన లార్డ్స్ గ్రూప్ చైర్మన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ..
జపాన్‌కు చెందిన "షాట్ కాన్ కరాటే" వంటి ప్రతిష్ఠాత్మక కళలో మా విద్యార్థులు విజయాలు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. క్రీడలకు ప్రోత్సాహం అందిస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలు సాధించాలని విద్యార్థులను అభినందించారు.
వైస్ చైర్మన్ బైర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..
అకాడమిక్‌తో పాటు సాహిత్య, సహపాఠ్య కార్యక్రమాల్లోనూ విద్యార్థుల ప్రతిభను వెలికితీయడం లార్డ్స్ పాఠశాలల ప్రధాన లక్ష్యం అని తెలిపారు. కరాటేలో ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.
ఈ కార్యక్రమంలో లార్డ్స్ విద్యా సంస్థ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, ప్రిన్సిపాల్ రామిడి సంతోష్, ఇన్‌చార్జ్ రేఖ సాగర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.